@vaartanews @mvnewstv www.mivaartanews.com
TS-27-0016491
AP EDITION
# వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
విజయవాడ
గురువారం 3 ఏప్రిల్ 2025
సంపుటి : 2
సంచిక : 268
పేజీలు : 8 వెల : 5/-







SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు



- తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్‌బుక్‌లోకి పేరు ఎక్కిస్తా
- పేదరికం లేని ప్రకాశం జిల్లా మా లక్ష్యం
- కనిగిరి ప్రాంతంలోనే 50 సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం
- కనిగిరిలో రిలయన్స్ సిబిజి ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి లోకేష్

**కనిగిరి**

తప్పుడు ప్రచారాలు చేస్తే రెడ్ బుక్ లోకి పేరు ఎక్కిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతున్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని అన్నారు. ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డి తో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయి లో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు - మిగతా3లో



## వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

- కానీ 163 కోట్లేనా?
- వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడి
- రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే
- అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారు
- అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోంది



## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్

- భారత నౌకాదళం స్వాధీనం
- అనుమానాస్పద నౌకను తనిఖీ
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర
- ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్

## వైసీపీ అంతా నాశనం చేసింది..

- మంత్రి నారాయణ సీరియస్
- గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద బడ్జెట్ పోతుంది'
- వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించకుండా ఆపేసింది
- గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135 లీటర్ల నీరు అందేది
- మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకొస్తున్నాం



**విజయవాడ**

దేశంలోనే మొట్టమొదటిసారిగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుజనా సర్వీస్ సెంటర్ మంత్రి నారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వాహనాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'సుజనా చౌదరి 2004 నుంచి నాకు పరిచయం. కేంద్ర మంత్రిగా ఆయనకు అపారమైన అనుభవం ఉంది. సుజనా ఫౌండేషన్ ద్వారా సుజనా మిత్రను ప్రారంభించినందుకు నా అభినందనలు. ఒక నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆదర్శ నియోజకవర్గంగా చేసేందుకు తపన పడుతున్నారు. 2014-19లో ఇదే శాఖకు - మిగతా3లో



## మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా

- తిరుమలలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్ష
- గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్
- పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష
- టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చ



ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన

## నాగబాబు

- సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నేడు నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు

# హ్యాట్సాఫ్..

- మీ నిబద్ధతకు ఎప్పుడూ రుణపడి ఉంటా
- వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ
- కూటమి ప్రభుత్వం వాళ్ల ముందు నుంచి ఉన్న కంచం లాగిపడేసింది
- "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది
- రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని
- నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను.



**గుంటూరు**

వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల నోట్లోకి నాలుగు ముద్దలు వెళ్లేవని.. కానీ కూటమి ప్రభుత్వం వాళ్ల ముందు నుంచి ఉన్న కంచం లాగిపడేసిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో బుధవారం తాడేపల్లిలోని కేంద్రకార్యాలయంలో భేటీ అయిన ఆయన.. ఈ సందర్భంగా కూటమి అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన వాళ్ల తెగువను అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల - మిగతా3లో



## కాళ్ల బేరానికి మావోయిస్టులు

- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన
- గత 100 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్‌లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి
- కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి
- అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం"

# వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి



**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు.

అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేదన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదని.. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని చెప్పారు. మత విశ్వాసాల విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి రిజిజు అన్నారు. వక్ఫ్ పాలకవర్గాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, మహిళలకు ప్రాతినిధ్యం తీసుకొచ్చేలా కొత్త బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలో సుమారు 40 సవరణలు చేశామన్నారు.గతేడాది ఆగస్టులోనే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ? జేపీసీ కి బిల్లును పంపింది. కమిటీ కొన్ని ప్రతిపాదనలతో బిల్లును ఆమోదించింది. కొత్త వక్ఫ్ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అక్కడ ఆమోదం పొందితే.. వెంటనే రాజ్యసభలో ఇంట్రడ్యూస్ చేయనున్నారు. ఎన్డీయేకు సంఖ్యాబలం ఉండటంతో.. వక్ఫ్ బిల్లుకు దాదాపుగా పార్లమెంట్ ఆమోదం లభించినట్టేనని చెబుతున్నారు.

పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి..

వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఉభయ సభల సంయుక్త కమిటీలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగినంగత చర్చ ఎన్నడూ జరగలేదు. జాయింట్ పార్లమెంట్ కమిటీ (ఉమ్మడి కమిటీ) సభ్యులందరికీ ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇప్పటివరకు అన్ని మతాలు, సామాజిక వర్గాల వారు మొత్తం 284 ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను కమిటీకి సమర్పించారు. 25 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు సైతం తమ అభిప్రాయాలను సమర్పించాయి" అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "...జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ మాకు కాంగ్రెస్ లాంటి కమిటీ లేదు. మాకు ప్రజాస్వామ్య కమిటీ మాత్రమే ఉంది, అది మేధోమథనం చేసి నిర్ణయం తీసుకుంటుంది. 'కాంగ్రెస్ కే జమానే మే కమిటీ హోతీ థి జో తప్పా లగతీ థి'. మా కమిటీ చర్చల ఆధారంగా చర్చిస్తుంది, మార్పులు చేర్పులు చేస్తుంది. మార్పులను అంగీకరించకపోతే, ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రయోజనం ఏమిటి?" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.వక్ఫ్ బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. బీజేపీ హైకమాండ్ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. లోక్‌సభకు విధిగా హాజరు కావాలని విప్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించినట్టు కేంద్రం వెల్లడించింది. జేడీయూ , టీడీపీ సూచనలను బిల్లులో పొందుపర్చినట్టు కేంద్రం స్పష్టం చేసింది. కాంగ్రెస్ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. నేడు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్లుపై మాట్లాడేందుకు ఎన్డీఏ కూటమికి 4 గంటల 40 నిముషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 4 గంటల సమయాన్ని కేటాయించారు.రాజ్యసభలో గురువారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతామని చెప్పారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం, ఆమోదించడం ఒకే రోజు జరిగిపోతుందని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని ఆరోపించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ . బిహార్ సీఎం నితీష్, ఏపీ సీఎం చంద్రబాబు బిల్లుపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర మతాలకు లేని నిబంధనలను ముస్లింలకు ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు.

# కాళ్ల బేరానికి మావోయిస్టులు



**న్యూఢిల్లీ :** మావోయిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. కనిపిస్తే కాల్చేసుడే. 2026 మార్చి కల్లా దేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శపథం చేశారు. అన్నట్టుగానే.. వారానికో ఎన్‌కౌంటర్. పదుల సంఖ్యలో అన్నలు హతమవుతున్నారు. గడిచిన 3 నెలల కాలంలో 130 మంది మావోలను లేపేశాయి ఆర్మ్‌డ్ ఫోర్సెస్. తుపాకుల గర్జనతో అడవుల్లో మరణమృదంగం మోగుతోంది. జవాన్ల టార్గెట్‌గా ల్యాండ్‌మైన్లు పెడుతున్నా.. బలగాలు ముందే పసిగడుతున్నాయి. అంత పక్కాగా సాగుతోంది కూంబింగ్ ఆపరేషన్. వరుస మరణాలు, ఎదురుదెబ్బలతో మావోయిజం అల్లకల్లోలం అవుతోంది. ఎర్రజెండాలు భయంతో వణికిపోతున్నట్టున్నాయి. అమిత్ షా దెబ్బకు ఉలిక్కిపడుతున్న మావోయిస్టులు.. లేటెస్ట్‌గా శాంతి చర్చలకు సిద్ధం అంటూ ముందుకొచ్చాయి. వందలాది మంది కామ్రేడ్లు నేలకొరిగాక.. ఉద్యమమే తుడిచిపెట్టుకుపోతుంటే.. ఇంతటి క్లిష్ట సమయంలో.. ఇంత ఆలస్యంగా శాంతి వచనాలు పలికితే ప్రయోజనం ఉంటుందా? అందుకు, అమిత్ షా ఒప్పుకుంటారా?శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటన విడుదల చేశారు. మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదలైంది. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని లేఖలో కోరారు. సానుకూలంగా స్పందిస్తే కాల్పులను విరమిస్తామని.. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం సృష్టించాలని లేఖలో కోరారు అభయ్.ఆపరేషన్ కగార్ పేరుతో సీఆర్పీఎఫ్, కోబ్రా, ప్రత్యేక బలగాలు కలిసికట్టుగా స్పెషల్ కూంబింగ్ చేస్తు?న్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్‌ను డైరెక్ట్‌గా డీల్ చేస్తున్నారు. అబూజ్‌మడ్‌లో మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. గత నెలలో ఒకే ఎన్‌కౌంటర్లో 30 మందికి పైగా మావోలు మరణించారు. ఆ తర్వాత మరో 10 మంది హతమయ్యారు. ఇలా ఫిబ్రవరిలో 40 మంది.. జనవరిలో 48 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు చంపేశాయి. గతేడాది ఛత్తీస్‌గడ్, దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్స్‌లో ఏకంగా 235 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఎప్పటికప్పుడు ఈ నెంబర్ పెరుగుతూనే పోతోంది. ఒకప్పుడు 14 రాష్ట్రాలలో ఉన్న మావో ఉద్యమం.. ప్రస్తుతం ఛత్తీస్‌గడ్‌కు మాత్రమే పరిమితమైంది.కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో టార్గెట్‌గా పోలీస్ బలగాలు అడవుల్ని జల్లెడ పడుతున్నాయి. అయితే, ఎంత గాలిస్తున్నా.. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మాత్రం చిక్కడు దొరకడు టైప్‌లో తప్పించుకుంటూనే ఉన్నాడు. కేంద్ర బలగాలకు చుక్కలు చూపిస్తున్నాడు. అబూజ్‌మడ్‌లో ప్రస్తుతానికి ఫుల్ యాక్టివ్‌గా ఉన్నది హిడ్మా ఒక్కడే. అతని కోసమే పోలీస్ వేట. ఎంతగా వెంటాడినా.. కుక్కలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో గాలించినా.. హిడ్మా మాత్రం దొరకట్లే. అతని కోసం ఏకంగా 125 గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. హిడ్మా హతమైతే.. ఇక దండకారణ్యంలో మావోయిజం అంతమైనట్టే. బహుషా అందుకే కాబోలు.. సడెన్‌గా మావోయిస్టులు శాంతి ప్రతిపాదనలో ముందుకొచ్చారు. కాల్పులు ఆపేస్తే.. తాము చర్చలకు వస్తామంటూ డీల్ తీసుకొచ్చారు. ఈ ఎత్తుగడ హిడ్మాను కాపాడుకోవడానికేనా? భద్రతా బలగాలది అప్పర్ హ్యాండ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో కాల్పుల విరమణకు కేంద్రం ఒప్పుకుంటుందా? అమిత్ షా అంత అమాయకుడా? చూడాలి ఏం జరుగుతుందో. కేంద్రం నో చెబితే మాత్రం.. అమిత్ షా చెప్పినట్టే వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిస్టులు మటాష్.

# డీలిమిటేషన్ సెగ.. ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశం దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు రేపుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టవద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవలే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు సమావేశం నిర్వహించి తీర్మానం చేశాయి. ఇందుకు సంబంధించిన మెమోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రధాని మోదీ ని కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి మార్చి 27వ తేదీన తాను రాసిన లేఖను స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై గత నెల 22న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశమైంది. తమిళనాడు రాజధాని చెన్నైలో తొలి సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎంపీలు, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఎట్టిపరిస్థితుల్లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయొద్దని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించేది లేదని ఈ సమావేశంలో తీర్మానించారు. రెండో సమావేశంలో హైదరాబా ద్‌లో జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**బెంగళూరు :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి, రన్యాతో ఏదో ఒక సమస్యను ఎదురవుతోందని, అందువల్ల, అతను విడాకులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా రన్యా రావుతో జతిన్ దూరంగా ఉన్నాడు. కాగా, అక్టోబర్ 6, 2024న బెంగళూరులోని బాస్టిన్ రెస్టారెంట్‌లో పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా రన్యా, జతిన్ కలుసుకున్నారు. వీరి నిశ్చితార్థం అక్టోబర్ 23, 2024న జరిగింది.వివాహం నవంబర్ 27, 2024న తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో గ్రాండ్‌గా జరిగింది. తరువాత, ఇద్దరు లావెల్లె రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. కానీ, వివాహం జరిగిన ఒక నెలలోనే రన్యా, జతిన్ మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. పెళ్లైన రెండు నెలలకే రన్యా దుబాయ్ వెళ్లింది. రన్యా తరచుగా దుబాయ్‌కు వెళ్తుండటంపై జతిన్ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవలు ప్రస్తుతం విడాకుల దశకు కూడా చేరుకున్నాయి. అయితే దుబాయ్ వెళ్లొద్దని జతిన్ ఎంత చెప్పినా రన్యా మాత్రం, తన స్నేహితుడు తరుణ్ తో కలిసి బంగారం అక్రమ రవాణా చేసేదని సమాచారం.తాజాగా రన్యా దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న ఆరోపణలతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆమె అరెస్టు తర్వాత, ఆఖీఎ అధికారులు ఆమె భర్త జతిన్ హుక్కేరిని కూడా ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తారేమో అని జతిన్ ముందుగానే హైకోర్టును ఆశ్రయించాడు. రన్యా రావుపై వచ్చిన ఆరోపణలతో జతిన్‌కు ఎలాంటి సంబంధం లేదని జతిన్ తరఫున సీనియర్ న్యాయవాది ప్రభులింగ నవదగి కోర్టుకు వెల్లడించారు. పెళ్లైన నెలలోపే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు, తమ మధ్య నెలకొన్న విభేదాల కారణంగా విడాకులు కావాలని జతిన్ కోరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్



**న్యూఢిల్లీ:** సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్ఎస్ తార్కాష్‌ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హాషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 విడుదలైంది. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తొలిస్థానంలో నిలిచారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. మస్క్ తర్వాత ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ బుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచారు. ఆయన నికర విలువ 216 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 215 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో యూఎస్ టాప్‌లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో 902 మంది సంపన్నులు ఉన్నారు. ఆ తర్వాత చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. మరో భారతీయుడు గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఇక ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఫోర్బ్స్ జాబితాలో చేరారు. వీరిలో పలువురు హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## హైవేపై రెండు బస్సులు, కారు ప్రమాదం.. పలువురు మృతి



**ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బుల్దానాలో బుధవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. షీగాన్-కామ్‌గాన్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు.. బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన రెండు వాహనాలను మరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# హ్యాట్రాస్ఫ్..



-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ.. భయాందోళనల ఈ ప్రభుత్వం మధ్య ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసులతో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలేయాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమేనా? న్యాయమేనా?. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఎక్కడా ఒక నాయకుడిలా చంద్రబాబు వ్యవహరించలేదు. ప్రజలకిచ్చిన హామీల విషయంలో మోసం చేశారు. ప్రజలకు 143 హామీలు ఇచ్చి మభ్యపెట్టారు. చంద్రబాబు పాలనలో అబద్ధాలు, మోసాలే కనిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ పాలనలో ఏదో ఒక బటన్ నొక్కేవాళ్లం. ఏదోరూపంలో ప్రతి కుటుంబానికీ మంచి జరిగింది. నాలుగువేళ్లు నోట్లోకి పోయే పరిస్థితి ఉండేది. చంద్రబాబు ఇప్పుడు ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. ప్రజల్లోకి టీడీపీ కార్యకర్తలను కూడా పంపే పరిస్థితి ఆయనకు లేదు.

తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ప్రజలంతా చూశారు. విశాఖపట్నంలో కూడా అవిశ్వాస తీర్మానం పెట్టి, అక్కడ అక్రమాలు చేస్తున్నారు. మన కార్పొరేటర్లను కాపాడుకునే ప్రయత్నం మనవాళ్లు చేశారు. అక్కడ 40వ వార్డు కార్పొరేటర్ ఇంటికి వెళ్లి.. ఆయన భార్యను భయపెట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. రామగిరిలో 10 ఎంపీటీసీల్లో 9కి వైయస్సార్‌సీపీవే. కాని అక్కడ ఎన్నిక జరగనీయకుండా అడ్డుకుంటున్నారు. భద్రత పేరుతో పోలీసులు తీసుకెళ్లి.. దారి మళ్లించి, స్వయంగా ఎస్సై ఎంపీటీసీలను కిడ్నాప్‌చేసే పరిస్థితి కనిపిస్తోంది. అప్పటికీ వినకపోతే, ఏకంగా మండల కార్యాలయంలో నిర్బంధించి బైండోవర్ చేశారు. అంతటితో ఆగకుండా లింగమయ్య అనే బీసీ నాయకుడ్ని చంపేశారు. ప్రతి నియోజకవర్గంలో చంద్రబాబు ఇలాంటి దారుణాలు చేయిస్తున్నారు. ప్రభుత్వం అంటే ఇలాంటి పాలన చేస్తుందా?..

**ఎంపీటీసీ, జడ్పీటీసీలతో వైఎస్ జగన్ భేటీ**

.. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో 16కు 16 ఎంపీటీసీలు మనవాళ్లే. ఆరుగుర్ని ప్రలోభపెట్టి.. తీసుకెళ్లిపోయాడు. మరో 9 మంది వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారు. వాళ్లను ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా పోలీసులు, టీడీపీ వాళ్లు అడ్డుకున్నారు. కోరం లేకపోయినా.. గెలిచామని డిక్లేర్ చేయించుకున్నారు. రాష్ట్రానికి సీఎం, కుప్పంకు ఎమ్మెల్యే చంద్రబాబే.. అయినా సరే ఒక చిన్నపదవికోసం ఇన్ని దారుణాలు చేశారు. ఈ ఎన్నికల్లో నా చెల్లెమ్మలు, నా అక్కలు మరింత గట్టిగా నిలబడ్డారు. దీనికి నేను గర్వపడుతున్నాను. ఇలాంటి ఘటనలు జరుగుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు గట్టిగా నిలబడి స్ఫూర్తిని చూపించారు. వీరు చూపించిన స్ఫూర్తి చిరస్థాయిగా ఉంటుంది. కష్టకాలంలో పార్టీ పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ రుణపడి ఉంటాడు. చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయి. %ూ%-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడు. సమాజంలో ఉన్న 20శాతం పేదవాళ్ల బాగోగులకు 10శాతం మందికి అప్పగిస్తాడంట!. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా?. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48శాతం కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదారులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. రాష్ట్రంలో ఇన్‌కం ట్యాక్స్ కట్టేవారు ఎంతమంది ఉన్నారో చంద్రబాబుకు తెలుసా?. రాష్ట్రంలో 8.6 లక్షల మంది ఇన్‌కంట్యాక్స్ కడుతున్నారు. ఆయన చెప్పిన ప్రకారం.. ఈ 1.48 కోట్ల మంది కుటుంబాలను 8.6 లక్షల మందికి అప్పగించాలి కదా?. ఇన్ని రకాలుగా మోసాలు చేస్తాడు చంద్రబాబు.

చివరకు చంద్రబాబు మీటింగ్‌ల నుంచి ప్రజలు వెళ్లిపోతున్నారు. చంద్రబాబుకు అన్నీ తెలుసు, కాని కావాలనే మోసం చేస్తాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గురించి అడిగితే రాష్ట్రం అప్పుల పాలు అంటాడు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎగరగొట్టడానికి అప్పులపై అబద్ధాలు చెప్తున్నాడు. ప్రజలకు సమస్యలు వస్తే వాటి పరిష్కారంకోసం తపించే ప్రభుత్వం రావాలని ప్రజలు మళ్లీ కోరుకుంటారు. మాటచెప్తే.. ఆ మాటమీద నిలబడే ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తుంటారు. రాబోయే రోజులు మనవి. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. వైఎస్సార్‌సీపీ( అఖండ మెజార్టీతో గెలుస్తుంది. ఈసారి కార్యకర్తలకోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుంది. కోవిడ్ కారణంగా నేను కార్యకర్తలకు చేయాల్సినంత చేయలేకపోవచ్చు. జగన్ 2.%ూ% దీనికి భిన్నంగా ఉంటుంది. కార్యకర్తలకోసం గట్టిగా నిలబడతాను" అని జగన్ అన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...



ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా..

**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు... సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది.

శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించినట్లు తెలుస్తోంది. తిరుమల ప్రతిష్ఠ పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ.

## వైసీపీ అంతా నాశనం చేసింది..

-మొదటిపేజీ తరువాయి

నేను మంత్రిగా ఉన్నా. ఇప్పుడు కూడా అదేశాఖకు మంత్రిగా ఉన్నాను. గతంలో మా శాఖలకు బడ్జెట్ ఉండేది పనులు జరిగేవి. ఇప్పుడు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద బడ్జెట్ పోతుంది' అని తెలిపారు. రోజుకి 135 లీటర్ల నీరు ఇవ్వాలని రూ.5350 కోట్లు తెచ్చేలా 2019 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వాటా చెల్లించకుండా ఆపేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135 లీటర్ల నీరు అందేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకొస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కింద యాభై శాతం కేంద్రం, యాభై శాతం రాష్ట్రం భరించాలన్నారు. కేంద్రం రూ.250 కోట్లు ఇస్తే... రాష్ట్రం రూ.150 కోట్లు మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేదని తెలిపారు. ఇలా అనేక పథకాలకు నిధులు రాకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇదే పరిస్థితి అవలంబించారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిన నిధులు తెచ్చుకునేందుకు కష్టాలు పడుతోందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో మున్సిపాలిటీలు ఆదాయం కోల్పోయాయన్నారు. స్థానిక సంస్థలు అంటేనే సొంత నిధులతో స్వపరిపాలన చేయాలన్నారు. కానీ మూడు వేలకోట్లు గత ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. స్థానిక సంస్థల హక్కులను కాలరాసిందని మండిపడ్డారు. నేడు ఏ మున్సిపాలిటీలో అయినా వచ్చిన ఆదాయం వారే ఖర్చు పెట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. డ్రైనేజీ వర్కులు ఆగిపోతే... సీఎం అదేశాలతో మళ్లీ మొదలుపెట్టామన్నారు. ఉగాది రోజు పీ4ను చంద్రబాబు ప్రారంభించారని.. అదే స్ఫూర్తితో సుజనా చౌదరి తన ఫౌండేషన్ ద్వారా చేయడం గొప్ప విషయమని కొనియాడారు. తాను కూడా ఇతర నియోజకవర్గాల్లో ఈ తరహా సేవలు అందించేలా కృషి చేస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గంలో తాను దుర్భర పరిస్థితులను చూసి చాలా ఆవేదన చెందానన్నారు. ఎమ్మెల్యేగా చాలా చేయవచ్చు అనుకున్నానని.. కానీ అన్నీ చేయలేం అని అర్థమైందన్నారు. 'నా దగ్గరకు వచ్చిన పనులు అన్నీ చేస్తున్నా. ప్రజల సహకారం కూడా చాలా అవసరం. సీఎం రిలీఫ్ ఫండ్, పథకాలు ప్రభుత్వంపరంగా ఇప్పించగలను. ప్రతి పనీ సీఎం, ప్రజాప్రతినిధులే చేయాలని భావిస్తున్నారు. గత ఐదేళ్లలో విధ్వంసం పాలనతో ప్రభుత్వాన్ని దివాళా తీశారు. అసలు వ్యవస్థలను గాడిలో పెట్టడానికే కూటమి ప్రభుత్వం చాలా కష్టపడుతోంది' అని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు పీ4 విధానంతో పేదలను ఆర్థికంగా పైకి తెచ్చే కార్యక్రమం చేపట్టారన్నారు. ఈలోగా తన వంతుగా ప్రజలకు ఏం చేయాలని ఆలోచన చేశానని.. తన నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా ముందుంటానని స్పష్టం చేశారు. తాను ఎక్కడ ఉన్నా... నియోజకవర్గం ప్రజలు, అభివృద్ధి గురించి ఆలోచిస్తానన్నారు. గతం మళ్లీ రాదు కాబట్టి.. భవిష్యత్తులో అందరికీ ఉపయోగపడే పనులు చేస్తామని వెల్లడించారు. మన పదవి ద్వారా ప్రజలకు ఏం చేయాలా అని ప్రజాప్రతినిధులుగా తాము ఆలోచన చేస్తున్నామన్నారు. మేధస్సును దానం చేసేందుకు చాలా మంది నిపుణులు ఉన్నారన్నారు. శ్రమదానం చేసేందుకు చాలా మంది ఉన్నారన్నారు. ధనదానం చేయాలని ఉన్నా అందరూ చేయలేని పరిస్థితి అని చెప్పుకొచ్చారు. ఈ మూడు దానాలను సమన్వయం చేయడమే ఇప్పుడు తమ లక్ష్యమన్నారు. ఓట్ల సమయంలోనే తాము రాజకీయాలు చేస్తామని.. ఇప్పుడు తన, మన అనే బేధం మాకు లేదని... అందరికీ మా సాయం అందిస్తామని చెప్పారు. అసలు ప్రభుత్వాలు ఏ పథకాలు అమలు చేస్తున్నాయో కూడా చాలా మందికి తెలియదన్నారు. వాటిపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని సూచించారు. జీవన ప్రమాణాలు పెంచుకునేలా ముందుకు సాగాలన్నారు. అనారోగ్యం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే విధానాలను తమ వాళ్లు వివరిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్న సమర్థులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వారి మేధస్సు ను నేటి తరానికి పంచాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలు, అసాంఘిక శక్తులు పెరిగాయన్నారు. సీసీ కెమెరాలు పెడదామంటే అప్పు పుట్టకుండా గత ప్రభుత్వం ముందే తీసుకుందన్నారు. సుజనా ఫౌండేషన్‌తో పాటు, మరికొందరు ముందుకు వచ్చారన్నారు. వారి సహకారంతో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలీసులు న్యాయం, ధర్మం చూసి విధులు నిర్వహించాలన్నారు. తప్పు చేసిన వారు అధికార పార్టీ అయినా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు తప్పు చేసినా , అన్యాయం చేసినా తన దృష్ట కి తీసుకురావాలన్నారు. స్థానిక కార్పొరేటర్లు కూడా ముందుకు వచ్చి పని చేయాలని చెప్పామన్నారు. అన్యాయంగా ఉన్న సిఫార్సులను పోలీసులు పట్టించుకోవద్దన్నారు. భవిష్యత్తులో కూడా సుజనా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు గారు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురం ను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడప లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలు కు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లా కు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

2019 నుండి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూసారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేసారు. లులూ, అమర్ రాజా, హెచ్‌ఎస్బిసి, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేసారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేసా మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని ఇప్పటి వరకూ ఆ సైడ్ నుండి సౌండ్ లేదు. దేశం లో ఏ పార్టీ చేయని సాహసం మేం చేసాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టిడిపి. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే .. నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సిబిఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వా న్ని ఏర్పాటుచేసుకున్నారు.



రిలయన్స్ ఫౌండర్ ఛైర్మెన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జాం నగర్లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు గారు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీ గారితో చెప్పారు. చంద్రబాబు పై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ గారు టెలికాం రంగంలో పెట్టుబడు లు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మెన్ ముకేష్ అంబానీ గారితో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేష్ అంబానీ గారిని, అనంత్ అంబానీ గారిని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ గారిని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తా నని హామీ ఇచ్చాను, కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేష్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**కనిగిరి ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన**

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది, నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం, ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం, తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు, రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైకాపా నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది, వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బిసి గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బిసి సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బిసి నేతలపై దొంగ కేసులు పెట్టారు, నాపై కూడా 23కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు, మీకు అండగా నిలుస్తాం. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండ పాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్‌ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు: భూమన

**తిరుపతి:** తిరుమలలో తరచూ సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయన్నారు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి. తిరుమల కొండపై నాలుగు సార్లు ఎర్ర చందనం పట్టుకున్నారు. తిరుమలలో మద్యం, గంజాయి విచ్చలవిడిగా దొరికాయి. మంత్రి నారా లోకేష్ పీఏ పది నుంచి 12 లెటర్లు పంపిస్తున్నారు అంటే అసలేం జరుగుతోంది?. వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది అని చెప్పుకొచ్చారు. తాజాగా వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ పీఏ సాంబశివరావు తిరుమల దర్శనాల సిఫార్సు లేఖలతో దందా చేస్తున్నారు. గతంలో నాలుగు వేల లోపు వీఐపీ దర్శనాలు చేయిస్తే నేడు కూటమి ప్రభుత్వ పాలనలో దాదాపు ఎనిమిది వేలకు పైగా వీఐపీ దర్శనాలు చేయిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు హిందూ వ్యతిరేకంగా లడ్డుపై వాఖ్యలు చేశారు. ఇదేనా ప్రక్షాళన అంటే.. చంద్రబాబు?. ఎలాంటి ప్రక్షాళన ఇప్పటి వరకు చేశారు చెప్పండి చంద్రబాబు



అటవీ శాఖ పరిధిలో పాపవినాశనం చుట్టూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడరు?. టీటీడీ అధికారిగా కాకుండా అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి మీ అనుంగు శిష్యుడిగా వ్యవహరిస్తున్నారు. తిరుమలలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగుతున్నారు. వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన చోటు చేసుకుంది మీ పాలనలోనే. కూటమి పాలన పాపాన్నిపెంచడానికే ఇవన్నీ జరుగుతున్నాయి అని మీరు గుర్తించండి. ధర్మ వ్యతిరేకంగా మీ పాలక మండలి, సభ్యులు వ్యవహరిస్తున్నారు. పీ-4 కార్యక్రమంపై భూమన స్పందిస్తూ.. రెండు లక్షల 80వేల కోట్లు పేదలకు పంచిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కింది. మీరు అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతున్నా 5 శాతం కూడా సంక్షేమ పథకాలు ఇవ్వలేదు. మార్గదర్శి బంగారు కుటుంబం అంటూ నటనలు చేస్తున్నారు, ఆర్థిక ద్రోహమే కానీ, మరొకటి లేదు. ఈ మాయ ధనవంతులు.. పేదలకు సహాయం చేయడం అన్నది సాధ్యం కాని విషయం. పేద వాళ్ళు అందరూ చంద్రబాబు చేస్తున్న మోసాన్ని గమనించాలి. పేదలకు బాసటగా నిలిచిన ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమే. పీ-4 ఫిలాసఫీ మానవాళికి విఘాతమే తప్ప, ఎలాంటి మేలు జరగదు అని తెలిపారు.

# సంపాదకీయం

## ఐఐటిల్లో నియామకాలు తగ్గుతున్నాయా!

భూటాన్, మాల్దీవ్స్ లాంటి సార్క్ దేశాలతో పోల్చితే భారత ప్రభుత్వం విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ చాలా తక్కువగా ఉంటున్నదని ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. దీనికి తోడుగా గత విద్యా సంవత్సరాలతో పోల్చితే 2023 - 24లో ఐఐటిలో బి టెక్ చేసిన విద్యార్థినీవిద్యార్థుల ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ప్రతిష్టాత్మక ఐఐటి, ఐఐఐటి సంస్థల్లో 2021 - 22తో పోల్చితే 2023 - 24లో ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయని కమిటీ అధ్యయనంలో తేలింది. దేశవ్యాప్త 23 ఐఐటీల్లో ఐఐటి-వారణాసి మినహ (2021-22లో 83.15 శాతం నుంచి 2023-24లో 88.04 శాతానికి పెరగడం గమనించారు) మిగిలిన 22 ఐఐటీల్లో బి టెక్ పూర్తి చేసిన యువత క్యాంపస్ ప్లేస్మెంట్లు తగ్గడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఐఐటీ - మద్రాస్‌లో 2021-22లో 85.71 శాతం నుంచి 2023-24లో 73.29 శాతానికి తగ్గడం గమనించారు. అదే విధంగా ఐఐటి-బాంబేలో 96.11 శాతం నుంచి 83.39 శాతానికి, ఐఐటి - కాన్పూర్‌లో 93.63 శాతం నుంచి 82.48 శాతానికి, ఐఐటి-ఢిల్లీలో 87.69 శాతం నుంచి 72.81 శాతానికి, ఐఐటి-గౌహతిలో 89.77 శాతం నుంచి 79.10 శాతానికి, ఐఐటి-రూర్కీలో 98.54 శాతం నుంచి 79.66 శాతానికి, ఐఐటీ - హైదరాబాద్?లో 86.52 శాతం నుంచి 69.33 శాతానికి, ఐఐటి-ధార్వాడ్‌లో 90.20 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 70.25 శాతానికి ప్రాంగణ నియామకాలు తగ్గడం గమనించారు. ఐఐటి, ఐఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి యువత ఉన్నత విద్యకు మెగ్గు చూపడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారడం, జాబ్ మార్కెట్‌లో వచ్చిన మార్పులు, ఆధునిక నాణ్యమైన బోధనల్లో కొంత అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని కూడా స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఎన్ఐటీల్లో వార్షిక వేతనాల ప్యాకేజీల సగటు కనిష్ఠంగా ?5 లక్షల నుంచి అత్యధికంగా ?15 లక్షల వరకు మాత్రమే అందించడం విచారకరం. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 అమలుకు సిద్ధంగా లేకపోవటంతో సర్వశిక్ష అభియాన్, పిఎం శ్రీ పథకాలకు దూరంగా ఉన్నాయనే కారణాలతో ఆయా రాష్ట్రాలకు విద్యా నిధుల విడుదలను ఆపి వేయడం జరిగిందని, ఇది మంచి పరిణామం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. తమిళనాడుకు చెందిన దాదాపు 2,152 ?1,000 కోట్లు, కేరళకు చెందిన 1,000 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ? 860 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని తేలింది. దేశం గర్వించదగిన అంతర్జాతీయ స్థాయి ఐఐటీల్లో సహితం ప్రాంగణ నియామకాలు తగ్గడం అనే అంశాన్ని తేలికగా తీసుకోకుండా సత్వరమే యువతలో అత్యాధునిక నైపుణ్యాల శిక్షణలు అమలు చేయడం మాత్రమే ఏకైక మార్గమని కమిటీ అభిప్రాయపడుతూ ఐఐటీలకు సూచనలు చేసింది. రానున్న రోజుల్లో ఐఐటీల్లో దాదాపు 100 శాతం వరకు ప్రాంగణ నియామకాలు సుసాధ్యం కావాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఐఐటీ యాజమాన్యాలు కూడా వడి వడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ



ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీయులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందూత్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహోన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు. శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాఫా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి- తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహరాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకున్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోండ్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదులను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్పై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.

# బెట్టింగ్ యాప్‌లకు జీవితాలు బలి



ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడం లేదు. దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నవాళ్లు వేల మంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలా మంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు. డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా మరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20 నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మి, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలి తీసుకునే దిశగా వెళ్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడక్షన్స్ ఇవ్వడం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలా మంది ఓ వృత్తిగా ఎంచుకుంటున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతున్నారు.

కరోనా సమయంలో పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్ లైన్ ఆటలకు అడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్ ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో కూరుకుపోయి కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్ళు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తూ నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలా మంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు , వెబ్ సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటీఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతో పాటు గేమ్‌లకు రివార్డ్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి 20లు, వన్ డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్ మ్యాచ్‌లు, ప్రో కబడ్డీ, రమ్మీ, పేకాట వీడియో గేమ్స్ ఇలా ఆన్ లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. ఇవేకాక ఆన్ లైన్ స్పాట్, బ్లాక్ జాక్, బక్కట్ పోకర్, తీన్ పట్టి, అందరు బహార్, ఆన్‌లైన్ క్యాష్‌ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో యాప్‌లు, ఆన్‌లైన్‌లో మోసాలు పెరిగిపోయి, మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేళల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్ లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా, ఇంకా కొన్ని యాప్‌ల గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు.

స్మార్ట్ ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల చత్తీస్‌గఢ్ లో వెలుగు చూసిన మహాదేవ యాప్ కేసులో ఇదే విషయం తేటతెల్లమైంది. ప్రముఖులతో యాడ్స్ ఇప్పించడం అమాయకులను ముగ్గులోకి దించడం ద్వారా డబ్బులు వసూలు చేయడం, మొత్తంగా ఆటలకు బానిసలు చేయడం నిత్యకృతమైంది. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్‌మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్‌లైన్ మోసాలతో దేశంలో కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నది. ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. ఖాళీగా ఉంటూ ఏదైనా చూస్తున్న కొద్దీ ఏవేవో ప్రకటనలు, ఆకర్షించే బొమ్మలు, ఆటలు, మన డిస్‌ప్లే మీద ఆకర్షిస్తూ ఉంటాయి. మరి అలాంటి తరుణంలో వాటి జోలికి పోకుండా వాటిని యాపులను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉంటే మంచిది. వాటి మీద టచ్ చేస్తే ఆ యాప్‌లు డౌన్‌లోడ్ అయి మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు గానీ లేదా డబ్బులు పెట్టి నష్టపోయేటువంటి పరిస్థితి గానీ వస్తుంది. దానివల్ల ఇంట్లో అనర్థాలు, ఇబ్బందులు, అప్పుల గొడవలు, మనస్పర్థలు, ప్రశాంతత లేక ఆత్మహత్యల ఆలోచనలు వచ్చే ప్రాణాలనే బలి తీసుకునేటువంటి అవకాశం ఉంటుంది. అందుకే స్మార్ట్ ఫోన్‌లో కానీ, ఇంటర్నెట్‌లో కానీ తెలిసినటువంటి యాపులను వినియోగించడం మంచిది. తెలియని యాప్‌ల జోలికి వెళ్ళకూడదు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారిన పడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న ఘటనలు అధికంగా జరుగుతున్న వేళ ఈ యాప్స్ ప్రమోషన్‌తో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే వారిపై చర్యలు తీసుకొని, ఉజ్వల భవిష్యత్తు వున్న భవితను కాపాడుదామని ఆశిద్దాం.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.





## ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్......

**చింతలపూడి ఏప్రిల్ 2( మీ వార్త జిల్లా బ్యూరో ):** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ అన్నారు. బుధవారం చింతలపూడి పట్టణంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఏర్పాటు చేసి మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి ఇచ్చిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ తో పాటు తాసిల్దార్ ఎంపీడీవో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలి.

### నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు తప్పనిసరిగా సాదించాలి.....

### వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటకం అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలి.......

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి అధికారులతో సమీక్షించిన సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి.......

**ఏలూరు, ఏప్రిల్, 2 ( మీ వార్త జిల్లా బ్యూరో ) :** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఏలూరు జిల్లా ను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలనీ సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ ఏలూరు జిల్లా ప్రత్యేక అధికారి కె. ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యాలయాల అమలును వివిధ శాఖల అధికారులతో జిల్లా ప్రత్యేక అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమ్రపాలి మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి, ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రగతిపథంలో నిలపాలన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంను పెంపొందించేందుకు రైతులకు ప్రభుత్వం అందించే చేయూతపై రైతులకు అవగాహన కలిగించి, మరింత విస్తీర్ణంలో సాగుచేసేలా చూడాలన్నారు. ఉద్యానవన పంటలకు, ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కల్పించనున్న పనిదినాలు, చేపట్టవలసిన పనులపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను, జిల్లాలో సామజిక భద్రతా పెన్షన్ల పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ , పాపికొండలు, కొల్లేరు ప్రాంతాలలో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు.



జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 2. 65 లక్షల మంది పేదలకు ప్రతీనెలా 112. 50 కోట్ల రూపాయలు సామజిక పెన్షన్లుగా అందిస్తున్నామని, మొదటిరోజే దాదాపు 98 శాతం వరకు పెన్షన్ల పంపిణీ పూర్తిచేస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు చేసే వివిధ రకాల ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్ కల్పించి, ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు చేసిన ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 2. 50 లక్షల ఉత్పత్తులు ఆన్లైన్ ద్వారా అమ్మకాలు జరిగి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించారని, 50 ఉత్పత్తులు అమ్మకాలతో ఏలూరు జిల్లా మూడవ స్థానం సంపాదించిందన్నారు. జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాలలో ప్రగతిని సాగిస్తున్నామని, ఉద్యానవన పంటలలో ఆయిల్ పామ్ అధిక విస్తీర్ణంలో సాగవుతుందన్నారు. అదేవిధంగా కోకో పంటను ఆయిల్ పామ్, కొబ్బరి తోటలలో అంతర పంటగా 35 వేల సాగవుతున్నదని, మిరియాలు, యాలకులు, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, వంటి పంటలకు అనుకూల పరిస్థితులు కల్పించి జిల్లాలో ఔత్సాహిక రైతులు సాగుచేస్తున్నారన్నారు. జిల్లాలో 31 జాబ్ మేళాలు నిర్వహించి 1657 మంది యువతకు వివిధ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని, వాటిని నెలకొల్పేందుకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. . సమావేశంలో డిఎఫ్ ఓ శుభం, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిఆర్డీఏ, డ్వామా పీడీ విజయరాజు, కె. వి. సుబ్బారావు, ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీలత, వ్యవసాయాధికారి హబీబ్ బాషా, పశుసంవర్ధక శాఖ జెడి డా. గోవిందరాజులు, డిపిఓ అనురాధ, డిఎస్ఓ ప్రతాప్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్,పంచాయత్ రాజ్,ఆర్ డబ్ల్యూ ఎస్, ఆర్అండ్ బి ఎస్ఈ లు రమణమూర్తి, త్రినాధ్ బాబు, పి . వి. రత్నం, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ప్రభృతులు పాల్గొన్నారు.





# ఏపీఎస్ఆర్ ఆధ్వర్యంలో DEO సార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



## ఏపీఎస్ఎఫ్

## సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ మాట్లాడుతూ

**ధర్మవరం, ( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి) :** సత్యసాయి జిల్లాలోని ధర్మవరం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థలు యశోద స్కూల్, కాకతీయ స్కూల్, జీవానంద స్కూల్, సాధన స్కూల్, ఈ అకామినేషన్ పూర్తి కాకముందే తొమ్మిదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులకు పదో క్లాస్ పాటలను బోధిస్తున్నారు అలాగే ఇప్పుడు ఇంకా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నట్లుగానే 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు పదో తరగతి క్లాసులు ట జూనియర్ టెన్త్ ఈ బోధిస్తున్నారు .ప్రైవేటు విద్యాసంస్థల్లో ర్యాంకుల కోసం విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా ప్రైవేటు విద్యాసంస్థలు ర్యాంకుల కోసం పోటీ పడుతున్నాయి. ఆ ప్రైవేట్ స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్ గా డిమాండ్ చేస్తున్నాము అంతేకాకుండా గవర్నమెంట్ నియమ నిబంధనలు తొక్కుతూ గవర్నమెంట్ రూల్స్ ఎటువంటి పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు వాళ్ళు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. తక్షణమే ప్రైవేట్ స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలి ఉపేంద్ర, మహేష్, తదితరులు పాలొగొన్నారు.

# జనం కోసం.. జనం మనిషిగా.. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రజాహితం



## గూడూరు ఆసుపత్రిలో మినరల్ ప్లాంట్

## రామరాజుపాలెంలో సచివాలయం ప్రారంభం

**పెడన మీ వార్త ప్రతి నిధి:** జనం కోసం.... జనం మనిషిగా జనంతో మమేకమై ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం పలు ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేసవి తాపంతో తల్లడిల్లే సామాన్య పాదచారుల కోసం గూడూరు గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఇక గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల తాగునీటి సమస్య తీరినట్టే. శుభ్రమైన తాగునీరును అందుబాటులోకి తీసుకు వచ్చారు. గూడూరు మండలం రామరాజు పాలెం గ్రామ పంచాయితీ లో మహాత్మాగాంధీ ఉపాధి హామీ నిధులు రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. దీంతో ఈ గ్రామంలో పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయానికి పక్కా భవనం సమకూరింది.

# మంత్రి నారా లోకేష్ గారికి స్వాగతం పలికిన ఎరిక్షన్ బాబు గారు



కనిగిరి నియోజకవర్గం పెద్ద చెర్లోపల్లి మండలం దివాకర్ పల్లి వద్ద కూటమి ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు

# చింతలపూడి నుంచి కాంతంపాలెం, వెంకటాపురం, వెంకటాద్రిగూడెం మీదుగా గణిజర్లకి బస్సు సౌకర్యం కల్పించాలి సిపిఐ విన్నపం.....




**చింతలపూడి ఏప్రిల్ 2 ( మీ వార్త జిల్లా బ్యూరో ):** చింతలపూడి మండలం కాంతం పాలెం, వెంకటాపురం, వెంకటాద్రిగూడెం మీదగా గనిజర్ల వెళ్ళటానికి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా ఉందని, సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగ.రోషన్ కుమార్ ని కలిసి ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పునర్ధరించాలని ఎమ్మెల్యే రోషన్ కి వినతి పత్రం అందించారు.చింతలపూడి నుంచి కాంతంపాలెం, వెంకటాపురం, వెంకటాద్రిగూడెం మీదుగా గణిజర్లకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ నాయకులు కోరారు . ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్లపల్లి. వసంతరావు మాట్లాడుతూ గణిజర్ల గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు అటు రాఘవాపురం సత్తుపల్లి వెళ్లాలి అన్న ఇటు చింతలపూడి రావాలన్నా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వీరితోపాటు గ్రామంలో కూరగాయలు పండించిన చిన్న సన్నకారు రైతులు వాటిని అమ్ముకోవడానికి సత్తుపల్లి చింతలపూడి రావాలంటే అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కావున గనిజర్ల కి బస్సు సౌకర్యం కల్పించాలని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ.రోషన్ కుమార్ ని కలిసి వినతి పత్రం అందించామని, ఎమ్మెల్యే రోషన్ త్వరలో సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల. గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి.బాబు, పట్టణ కమిటీ సభ్యులు తాడిగడప. మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు.

# ఉప్పల మెట్ట మహిళల హాస్టల్ బయట పరిసర ప్రాంతాలు లేని భద్రత



**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ రెండవ తేదీ**
**మీ వార్త జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రతినిధి నాగబాబు :**
ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఉప్పల మెట్ట మహిళల గురుకుల పాఠశాల హాస్టల్ పేట పరిసర ప్రాంతం చుట్టూ రాత్రి వేళ చాలా ఆనందతరంలో ఉన్న పరిస్థితి కనపడుతుంది హాస్టల్ లో పనిచేసినటువంటి ఉపాధ్యాయురాలు గాని వర్కర్స్ గాని రాత్రివేళ రాకపోకలకు చాలా అందకారంగా మారిన పరిస్థితి, హాస్టల్ చుట్టూ అడవిలో కనిపించే చెట్లు ఉండడం కారణంగా ముందు బాబులు ఆకతాయిలు, ఇది ఆసరా చేసుకుని హాస్టల్ కి వచ్చి వెళ్లే ఉపాధ్యారాలను, వర్కర్స్ పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,
ఎవరికి వాళ్లు సమర్థించుకుంటూ వారి పనిని చేసుకుంటూ వెళ్లడం వల్ల రోజు రోజుకి ఆకతాయిల అల్లర్లు పెరుగుతూ ఉండమని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.
హాస్టల్ బయట పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళ విద్యుత్ దీపాలు లేకపోవడం సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నావని ఆరోపిస్తున్నారు. ఈ గురుకుల పాఠశాలలో సుమారు 700 నుంచి 800 మంది మైనర్ విద్యార్థిని లు కలిగిన హాస్టల్ బయట చుట్టూ ఇటువంటి రక్షణ భద్రత పరమైన చర్యలు లేకపోవడం ఆకతాయిలకు అవకాశంగా మారిందని, ఆరోపిస్తున్నారు. హాస్టల్లో లోపల కాకుండా బయట కూడా సరైన భద్రతను కల్పించగలిగితే హాస్టల్ లో పనిచేసే ఉపాధ్యాయురాలకు అదేవిధంగా వర్కర్స్ కు హాస్టల్ నుండి విద్యార్థినిలకు ఎటువంటి హాని కలక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

# రాములోరి కళ్యాణానికి భద్రాచలం కదలిన రామభక్తులు.



**జీలుగుమిల్లి( మీ వార్తా ప్రతినిధి )**భద్రాచలం శ్రీరామ నవమికి వివిధ ప్రాంతాల నుండి పాదయాత్రగా వెళుతున్న శ్రీరామ భక్తులకు బుధవారం కక్కిరాల అప్పారావు కుటుంబ సభ్యులు అన్నదానం. అల్పాహారం. మజ్జిగ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం సీతారామ కళ్యాణం సందర్భంగా గత 15 సంవత్సరాల నుండి కాలినడకన వెళ్లే రామ భక్తులకు తమ వంతు సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలం రాముల వారి కళ్యాణానికి సుమారు 5000 మంది గోటితో వలసిన తలంబ్రాలతో భక్తులు సుమారు 120 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ భద్రాచలం చేరుకుంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదుల జనార్దన్ రావు . రేపాక గోపాలరావు. దారా మధు. కక్కిరాల మురళి. ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీనివాస ఇంటర్ ,డిగ్రీ కళాశాల పై చర్య తీసుకోవాలి బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్లూరు పవన్



**ధర్మవరం, ( శ్రీ సత్యసాయి జిల్లా) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి) :** పట్టణంలో శ్రీనివాస ఇంటర్ ,డిగ్రీ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నియమా బంధనలు తుంగలో తుక్కుతూ ఓకే బిల్డింగ్లో ఇంటర్ ,డిగ్రీ కళాశాల నిర్వహిస్తూ బిల్డింగ్ పర్మిషన్, ఫైర్ పర్మిషన్ గ్రౌండ్ లేకపోయినప్పటికీ కళాశాల నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పీహెచ్డీ లేదు కనీస విద్యార్హత లేని సిబ్బందితో పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీనివాస యాజమాన్యం పై చర్య తీసుకోవాలని బీసీ యువజన సంఘం గా డిమాండ్ చేస్తున్నారు.

# జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుక్యాంపుకు ధర్మవరం బాలుడు ఎంపిక.



**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా ) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి):** జాతీయ స్థాయిలో ఈ నెల ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు చిత్తూర్ నగరంలో నగరంలో జరిగే ఆంధ్రప్రదేశ్ యూత్ బాస్కెట్బాల్ రాష్ట్ర జట్టు క్యాంపుకు ధర్మవరం పట్టణానికి చెందిన ఎం.కార్తీక్ నాయక్ బాస్కెట్బాల్ క్రీడాకారుడు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తేదీ నుండి 11 వరకు కాకినాడ జిల్లా పిఠాపురం లో జరిగిన లో ఉమ్మడి బాలుర బాస్కెట్బాల్ జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ ఎంపికయ్యారు అని తెలిపారు.వీరి ఎంపిక పట్ల , ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి ,ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, గవర్నమెంట్ హై స్కూల్ పిడి. నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో రాణి%శీ%చి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నేడే సమావేశం.



ఆలయ ఈవో వెంకటేశులు, అడ హక్ ఛైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్.

**ధర్మవరం,( శ్రీ సత్యసాయి జిల్లా) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి ) :** మే నెలలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహ్మోత్సవాల వేడుకల యొక్క ఏర్పాట్లపై ఈ నెల మూడవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఆలయంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ ఛైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించుటకే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ఉభయ దాతలు, సేవా కార్యకర్తలు, భక్తాదులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసక్తి గల పుర ప్రముఖులు పాల్గొని తమ యొక్క విలువైన సలహాలు సూచనలు తెలియజేయవలసినదిగా వారు తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లకు తగిన సన్నాహాలు కూడా ఏర్పాటు చేయుటకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

# గోటి తలంబ్రాల 24వ మహా పాద యాత్ర ప్రారంభం







మహా పాదయాత్రను ప్రారంభించిన ప్రముఖ వ్యాపారవేత్త చామర్తి శ్రీరాములు

**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ రెండవ తేదీ**
**మీ వార్త జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రతినిధి నాగబాబు**

శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి నుండి భద్రాద్రి కి గోటి తలంబ్రాలతో భక్తుల 24వ మహా పాదయాత్ర ప్రారంభించారు. ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ సారధ్యంలో వేలాదిక కదిలిన భక్తులు శ్రీరామ రథానికి పూజలు నిర్వహించిన తపన చౌదరి కోటి తలంబ్రాల ప్రాశస్త్యం పాదయాత్ర విశిష్టతపై ధన కుమార్ ప్రవచనం చేశారు జైశ్రీరామ్ నామంతో మారం రోజున పట్టణ ప్రధాన రహదారులు, అడుగడుగునా హారతులు ప్రారంభంలో భక్తులకు అల్పాహారం అందించిన కుంకిమళ్ళ సోదరులు, శ్రీవల్లి దేవసేన సహిత సుందరపాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయ అన్న ప్రసాద వితరణ చేశారు అల్పాహారం మరియు మజ్జిగ పంపిణీ భక్తుల సేవలు తరి స్తున్న దారిపొడిగున గ్రామాలు, శ్రీ సీతారామ కళ్యాణం జగత్ కళ్యాణం, తెలంగాణ రాష్ట్ర దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీరామనవమికి భక్త రామదాసు ప్రారంభించిన ఆరుబయట సెలవా పందిళ్ళ కింద జరిపిన కళ్యాణం స్వయంగా దర్శించి తరించడంతోపాటు కళ్యాణ తలంబ్రాలు అక్షింతలుగా భక్తితో స్వీకరించే ప్రపంచ వ్యాప్త కోట్లాది భక్తులకు స్వామి కైకరీం కోసం భక్తితో 60 రోజులు ముందు నుండి శ్రీరామ నామముతో ధ్యానం నుండి గోటితో వలసి తయారు చేసుకున్న కోటి తలంబ్రాలు భద్రాద్రికి శ్రీరామనవమికి నాలుగు రోజులు ముందు మహా పాదయాత్రగా బయలుదేరి భద్రాద్రి చేరుస్తుంది. జంగారెడ్డిగూడెం చెందిన శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి గత 23 సంవత్సరాలు పూర్తి చేసుకుని విశ్వాసం నామ సంవత్సరం 24వ పాదయాత్ర శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి నిర్వహణలో బుధవారం ఉదయం జంగారెడ్డిగూడెం శ్రీ సీతారామస్వామి వారి దేవాలయం వద్ద సమితి అధ్యక్షులు ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమైంది.

మహా పాదయాత్రను శ్రీ రామద్వాజం ఊపి ప్రముఖ పారవేత్త సామర్ధ్య శ్రీరాములు ప్రారంభించగా, శ్రీరామరథానికి తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ సమర్పించే హారతి ఇచ్చి ప్రారంభించగా, గోటి తలంబ్రాల ప్రాశస్త్యం పాదయాత్ర విశిష్టతపై ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎన్ దన కుమార్ ప్రవచనం అందించగా సులోత శ్రీ సీతారామస్వామి వారికి పూజ నిర్వహించింది. శ్రీ రామ ఆధ్యాత్మిక సేవాసమితి ప్రతినిధులు, ముళ్ళపూడి వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ 150 గ్రామాల నుండి మూడు జిల్లాలు రెండు రాష్ట్రాల భక్తులు కోటి తలంబ్రాలతో పాదయాత్రలో పాల్గొంటున్నారని, రెండవ తేదీ బుధవారం ప్రారంభమైన మహాపాదయాత్ర నాలుగు రోజులు సాగి ఐదవ తేదీ భద్రాదికి చేరుకొని, ఆరోనె జరిగే శ్రీరామనవమి కళ్యాణానికి తలంబ్రాలు సమక్తి పూర్వకంగా సమర్పిస్తామని 23 సంవత్సరాలు పూర్త 24 మహా పాదయాత్ర ఈరోజు చేపట్టామని, సహకరిస్తున్న ప్రతినిధులకు ఆదిత్య ఇస్తున్న దాతలకు భక్తులకు సమితి నుండి ధన్యవాదాలు తెలియజేశారు.

గారపాటి సీతారామాంజనేయ చౌదరి ( అపనా చౌదరి ) మాట్లాడుతూ 23 ఏళ్లుగా జరిగిన 24 వ వేట జరుగుతున్న పోటీ తలంబ్రాలు మహా పాదయాత్ర దేశానికి స్ఫూర్తిని, తపన ఫౌండేషన్ ద్వారా మొబైల్ ఉచిత వైద్య సేవలు అందించే వాహనం యాత్ర వెంట ఉంటుందని, శ్రీరామ ఆధ్యాత్మిక సేవ సమితి అడుగులో భాగస్వాములుగా నిలిచిన ప్రతి ఒక్కరి జన్మ ధన్యమని అన్నారు. అనంతరం శ్రీరామ నామంతో పాదయాత్ర ప్రారంభమైంది, జైశ్రీరామ్ నామంతో పట్టణ ప్రధాన రహదారి మారు మ్రోగింది.

అశ్వరావుపేట రోడ్డులోని శ్రీవల్లి దేవసేన సహిత సుందర బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం కమిటీ చక్కర పొంగలి దద్దోజనం మజ్జిగ మంచినీరు నారింజ పనులు చో డు జావతో కలిపి పంపిణీ చేశారు. పాదయాత్ర ప్రారంభంలోనికి కొంచెం మళ్ల సోదరులు భక్తులకు అందజేశారు

కార్యక్రమంలో శ్రీరామ ఆధ్యాత్మి సేవా సమితి సభ్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భద్రాద్రి కదిరి వెళ్లే భక్తులకు సంవత్సరాలు సమీక్షిస్తూ సాగుతున్నారు నాలుగు రోజులు జరిగే మహా పాదయాత్రలో వేలాదిగా దారికొడుకున భక్తులు కలుస్తూ నడుస్తున్నారు.

# గండి పోశమ్మని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి...





**దేవీపట్నం, ఏప్రిల్ 02 (మీ వార్త ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం గొందురు గ్రామంలో గోదావరి నది ఒడ్డున స్వయంబు వెలసిన మాతృ శ్రీ గండి పోశమ్మ అమ్మవారిని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనకు ఆలయ సిబ్బంది స్వాగతం పలికి అమ్మవారి క్యాలెండర్ ఆవిష్కరణ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతర పూర్వం నుండి ఉగాది మరుసటి రోజున మొదలై ఐదు రోజులు పాటు గరగల నృత్యాలతో జరిగే ఈ జాతర మహోత్సవములకు భక్తులు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వచ్చి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటారు.అమ్మవారిని కోరుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులకి పూర్తి నమ్మకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల చెల్లారెడ్డి.ఆలయ కార్యనిర్వహణాధికారి గంటి లక్ష్మి కుమార్,జూనియర్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వరరావు( కొండబాబు),దొరబాబు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చట్టపరిధిలో గ్రామ ప్రజలు జీవించాలి.. రూరల్ ఎస్సై శ్రీనివాసులు.



**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి) :** గ్రామ ప్రజలందరూ కూడా చట్టపరిధిలోనే జీవించితే సుఖవంతమైన జీవితము లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి మండల పరిధిలోని నేలకోట తండాలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, అలా ఇస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డైల్ 100, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చినా రూరల్ పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో మహిళా పోలీసులు ఉంటారని, వారికి కూడా సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామములో కొత్త వ్యక్తులు సంచరించిన యెడల మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండాలని వారు తెలియజేశారు.

# విస్తృత స్థాయి కార్యక్రమంలో టిడిపి పార్టీ ఇన్చార్జ అశోక్ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు





**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి) :** ధర్మవరం 40వ వార్డులో గల తారక రామాపురం సచివాలయంను సందర్శించి అక్కడ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలతో వార్డులో గల పలు సమస్యల గురించి చర్చించిన అనంతరం, తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ఇంచార్గ్ అశోక్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఛైర్మన్, పూర్వపు దేవాదాయ శాఖ కమిషనర్ ఎం పద్మ





**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 2వ తేదీ మీ వార్త జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రతినిధి నాగబాబు :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు కింద స్వయంభులై వెలసిన మధ్య ఆంజనేయ స్వామి వారి ని ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఛైర్మన్ పూర్వపు దేవాదాయ శాఖ కమిషనర్ ఎం పద్మ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పర్యవేక్షకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక పూజ ఏర్పాట్లు చేశారు అనంతరం ఆలయ మండపం వద్ద వేద పండితులు అర్చకులు వేద చేర్వచనం చేయగా, పర్యవేక్షకులు రంగారావు వారికి స్వామి వారి శేష వస్త్రములు ప్రసాదములు అందజేశారు. మరియు ఆలయం వద్ద నిర్వహించుచున్న నిత్యాన దానమునకు తాడేపల్లిగూడెం నాకు చెందిన గుత్తికొండ ప్రసన్నలక్ష్మి కౌసల్య రూ 1,00,001-%శ్రీబ% దోపచర్లకు చెందిన వర్ధినిడి చిరంజీవి ధర్మతేజ కుటుంబ సభ్యులు రూ 22,500/- విరాళముగా సమర్పించారు. వారిని పర్యవేక్షకులు రంగారావు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి శాస వస్త్రములు ప్రసాదములు అందజేశారు అని సహాయ కమిషనర్ %డ% ఆర్య నిర్వహణ అధికారిని ఆర్ వి చందన తెలిపారు

# ప్రజలు మనల్ని నమ్మి ఓట్లు వేశారు.. వారి సమస్యలపై దృష్టి పెట్టండి









### పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది

### అధికారంలో ఉన్నప్పుడు మనపై ఇంకా ఎక్కువ బాధ్యత ఉంటుంది

### పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం

**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా ) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి) :** ధర్మవరంలో ప్రజా దర్బార్ కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కార వేదికరూ.7.68 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారని.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని... ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం వారికి ఉంటుందని... ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కువమందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు.

**12మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్**

ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గరికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, ధర్మవరం మండలంలోని నలుగురికి ఈ సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సాయం అడిగిన వెంటనే స్పందిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది అని శ్రీరామ్ అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కర వేదిక ప్రజా దర్బార్...





**రంపచోడవరం,ఏప్రిల్ 02(మీ వార్త ప్రతినిధి):** ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రతి బుధవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమంలో భాగంగా ఉదయం రంపచోడవరం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎటపాక, విఆర్ పురం, దేవీపట్నం, అడ్డతీగల, గంగవరం, రంపచోడవరం, రాజవొమ్మంగి,మారేడుమిల్లి మండలాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమమునకు వచ్చి వారి యొక్క సమస్యలు ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి, వాటి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, క్లస్టర్ ఇన్చార్జి కారం సింహాచలం, యూనిట్ ఇంచార్జి సిద్ధా వెంకన్న, ప్రసాద్, మాజీ చర్పంచ్ వై నిరంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న యువకుడు అరెస్టు



**రాజోలు ఏప్రిల్ 2 (మీ వార్త ప్రతినిధి) :** రాజోలు మండలం సోంపల్లికి చెందిన యువకుడు కలిగిత ఆకాశ్ను గంజాయి అమ్మకం కేసులో అరెస్టు చేశామని రాజోలు ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు.అతని వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. తనపై కేసు నమోదు చేశామని చెప్పారు. మత్తు పదార్థాల రవాణా, అమ్మకం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామన్నారు.

## రేపు రెండు గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంప్



**రాజోలు ఏప్రిల్ 2 (మీ వార్త ప్రతినిధి) :** రాజోలు మండలం పరిధిలోని పొన్నమండ గ్రామ సచివాలయం -1, 2, రాజోలు గ్రామ సచివాలయం -1, 2 వద్ద గురువారం మొబైల్ ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు రాజోలు ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మొబైల్ ఆధార్ సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు అందరూ ఈ మొబైల్ ఆధార్ క్యాంప్ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## లబో దిబో మంటున్న మామిడి రైతులు



**మొగల్తూరు ఏప్రిల్ 2మా వార్త తెలుగు దినపత్రిక పశ్చిమగోదావరి జిల్లా! :** మండల కేంద్రమైన మొగల్తూరు మామిడి పండ్లు వివిధ రాష్ట్రాలలోనే కాకుండా దేశాలలో అత్యంత ప్రేమగల మామిడి పండ్లు తింటేనే మొగల్తూరు మామిడి పండ్లు తినాలి అనే సంధాన కాకుండా అధిక మంచు వల్ల మండలంలోని పలు గ్రామాలలో మామిడి చెట్లు పూతతో పూర్తిగా మామిడిపండు తినాలంటే సామాన్యుడికి కొనుక్కుని తినలేని పరిస్థితి అయింది ఈ సంవత్సరం మామిడిపండు రేటు సుమారు ఒక పండు వచ్చి 100 నుండి 150 రూపాయలు అమ్మితేనే గాని మాకు ధరలు కిట్టవని రైతులు తెలిపారు. రైతుల దగ్గర కొనుగోలు చేసినటువంటి వ్యాపారస్తులు పుత్తులతాడు పెట్టి మామిడి రైతుల దగ్గర వ్యాపారస్తులు మామిడి చెట్లు కొనుగోలు చేశారు అప్పులు చేసి సుమారుగా ఆరుసార్లు పిచికారి చేశారు. ఎన్నడూ లేని విధంగా మామిడి చెట్లు మంచు కారణంగా పూర్తిగా దెబ్బ తినడంతో కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు. ఈ కారణంగా మామిడికాయలు అధిగ రేట్లు ఉంటాయి రైతులు చెప్తున్నారు. ఎన్నడూ లేని విధంగా మామిడి పూతలు మాడిపోవడంతో మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం వెంటనే ఆదుకొని రైతులకు ఆర్థిక సహాయం అందజేయాలని రైతులు కోరుకుంటున్నారు. అలాగే ఒక సామాన్యుడు మామిడిపండు తినలేని పరిస్థితి ఏర్పడుతుందని కొంతమంది మేధావులు విశ్లేషకులు విషనీయమముగా తెలిపారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేసే ప్రజల దాహార్తిని తీర్చాలి.



పెడన ఎమ్మెల్యే కాగిత

**పెడన మీ వార్త విలేఖరి:** పెడన నియోజవర్గ పరిధిలో అన్ని మండల కేంద్రాల్లో మేజర్ గ్రామపంచాయతీలో మున్సిపాలిటీ కేంద్రాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు.

పెడన నియోజకవర్గ పరిధిలో గూడూరు మండలం గూడూరు మెయిన్ రోడ్డు, రామరాజు పాలెం అడ్డ రోడ్డు వద్ద జాతీయ రహదారి ప్రక్కన ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్.

జాతీయ రహదారి నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది ముఖ్యంగా వేసవికాలం కావడంతో గూడూరు మెయిన్ రోడ్డు ఒకపక్క చేపల దుకాణాలు మరోపక్క ప చారి దుకాణం ఉండటం ప్రయాణికులు ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురికాకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పోతన స్వామి నాయుడు డి సీ చైర్మన్, ఎస్సీ నాయకులు గోపి నాగబాబు, గూడూరు సర్పంచ్ లింగం సులోచన రాణి, ఎన్ ఎ బేగ్, గోరుపర్తి ఫణి బేతాళ స్వామి బాసం శెట్టి దుర్గారావు హాస్పటల్ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్లోబల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా తణుకుల మురళి



**మొగల్తూరు ఏప్రిల్ 1మీ వార్త తెలుగు దినపత్రిక పశ్చిమగోదావరి జిల్లా :** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామానికి చెందిన తణుకుల "మురళి"కి హెచ్ ఆర్ ఏ ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ కాసల కోనయ్య ఆదేశాల మేరకు కిరా జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో తణుకుల మురళి నీ పశ్చిమగోదావరి జిల్లా చైర్మన్గా నియమించడం జరిగింది. రాష్ట్ర హ్యూమం రైట్స్ అధ్యక్షులు గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మీడియా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మురళి గారికి అభినందనలు తెలియజేశారు.

# జంబుగుంపలలో పశువుల నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు

**కల్యాణదుర్గం మీ వార్తా ప్రతినిధి) ఏప్రిల్ 2** నియోజకవర్గ పరిధిలో ని కుందుర్పి మండలం జంబుగుంపలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం క్రింద పశువులకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం మూగజీవాలకు తాగునీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గౌరవ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు కుందుర్పి మండలం జంబుగుంపల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో పశువులకు మంచినీరు అందించే నీటి తొట్టి నిర్మాణానికి శాస్త్రయుక్తంగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ కన్వీనర్ ధనుంజయ, మాజీ మండల ఉపాధ్యక్షులు రవి, జంబగుంపల పంచాయతీల అన్ని గ్రామాల టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వాహానం ఢీ కోని ఇరువురికి తీవ్రగాయలు,







**చింతూరు, మీ వార్త ప్రతినిధి :** చింతూరు మండలం కాటుకపల్లి లీడ్స్ స్కూల్ నందు రోడ్డు ప్రమాదం చింతూరు నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న చింతూరుకు చెందిన వ్యక్తి బానోత్ కిరణ్ 25 బానోత్ సురేష్ 32 ప్రయాణిస్తున్న బైక్ ఎదురుగ వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్రగాయలు అయ్యాయి,ప్రమాదానికి గురైన వారిని ఏడుగురాళ్ల పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రి కి తరలించారు,

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా!...





**వి.ఆర్.పురం,మార్చి2(మీ వార్త ప్రతినిధి ఆఏప్రిల్ 30:03:2025 న** విజయవాడలో గిరిజన సాంప్రదాయ కొమ్ము నృత్యం డాన్స్ కు రాష్ట్రస్థాయి"ఉగాది"పురస్కార అవార్డు అందుకున్న మన మన్యం ఏజెన్సీ ముద్దు బిడ్డ అవార్డుగ్రహీత ఊయిక రామకృష్ణను బుధవారం నేడు 02:04:2025 న వరరామచంద్రాపురం మండలం, రామవరం పంచాయతీ రామవరం గ్రామంలో గ్రామస్తులసమక్షంలో ఉగాది పురస్కార అవార్డు గ్రహీత ఉయికా రామకృష్ణ దంపతులను వి.ఆర్.పురంమండలం తెలుగుదేశంపార్టీ మండలప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,గ్రామశాఖ అధ్యక్షులు గొర్రె వెంకటేశ్వర్లు,చేతుల మీదుగా శాలువాతో సన్మానం చేసి ఘనంగా సన్మోంచారు.ఈ సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు,మాట్లాడుతూ, మన ఆదివాసి సంప్రదాయ నృత్యం విన్యాసాలను మీకు వచ్చే అవకాశాలను బట్టి అనేక రాష్ట్రాలలో ప్రదర్శించి,మన ఆదివాసీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చేయాలని కోరారు.అలాగే మనపూర్వపు రోజుల్లో రేలపాటలతో కొమ్ము నృత్యంచేస్తే!ఎలాఉండేదో వాటిని మరొకసారి మీరు తప్పకుండా ప్రపంచానికి అద్దం పట్టేలా చేసి చూపిస్తారని,ఆశిస్తున్నానని చెప్పారు.అలాగే మీకొమ్ము నృత్యం సభ్యులందరికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆశిస్తున్నానన్నారు.అలాగే మీ ఊరికి మన మండలానికి మంచి పేరుతీసుకురావాలి ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ తరపునకోరుతున్నా మని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## . రీ సర్వేగ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి ( మీ వార్తా ప్రతినిధి) :** మండలంలోని తాటి ఆకుల గూడెం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారంఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కు సంబంధించిన గ్రామసభలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని ప్రజల నుండి పలు సమస్యలకు సంబంధించి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు. తహసిల్దార్ ఉదయ్. జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కేపీ పాలెం సాయిబాబా గుడి రోడ్డు ఉప్పు మాల్ లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

– ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని అధికారులు



**మొగల్తూరు ఏప్రిల్ 2 మీ వార్త తెలుగు దినపత్రిక పశ్చిమగోదావరి జిల్లా** : పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం తీరప్రాంతమైన కేపీపాలెం గ్రామం సాయిబాబా గుడి నుండి ఉప్పు మాలు వెళ్లే రోడ్డు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా 20 ఇసుక ట్రాక్టర్లతో పెద్ద మొత్తంలో వేరే ప్రదేశానికి ఇసుక తరలించి అమ్ముకుంటూ దందా కొనసాగిస్తున్నారు. ట్రాక్టర్లు ఓవర్ లోడ్ తో వేగంగా వెళుతూ రోడ్లను పాడు చేయడమే కాకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లకు పర్దా కూడా కప్పకుండా వేగంగా రోడ్లమీద దూసుకెల్లడంతో వెనుక వచ్చే వాహన చోదకులు ఇసుక ఎగిరి కంట్లో పడి ఇబ్బందులకు గురవుతున్నారు. వీళ్ళ ఆగడాలకి అడ్డు లేకుండా పోయింది. అధికారులు గాఢ నిద్రమత్తును వీడి ఇప్పటికైనా ఇసుక మాఫియా పై నియంత్రణ చర్యలు తీసుకుంటారని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.
గతంలో మొగల్తూరు ఎస్సై ఒక జెసిపి ఇసుక లోడు లోడుతో ఉన్నరెండు ట్రాక్టర్ల ఓనర్లపై కేసు పెట్టి సీజ్ చేశారు. అదే ప్రదేశంలో మరల రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఇప్పటికైనా ప్రభుత్వం వారు వారిపై చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు మరియు వాహనదారులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో తల్లికి నార్మల్ డెలివరీ వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ





**కొత్తపేట, ఏప్రిల్ 2, ( మీ వార్త ప్రతినిధి)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి(ఐ.ఎ.ఎస్) మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా పి.కార్తీక్ సూచనల మేరకు క ప్రభుత్వ ఆసుపత్రి లో తల్లికి నార్మల్ డెలివరీ వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గన్నవరపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తల్లికి సాధారణ కాన్పు వలన తల్లికి క్షేమం బిడ్డకు రక్షణ, తల్లి బిడ్డల సంక్షేమం మన ప్రధమ ధ్యేయం, ప్రతి ఒక్కరం సాదరణ కాన్పుని ప్రోత్సహించాలని,గర్భము దాల్చక ముందే సాదరణ కాన్పు పై అవగాహన కొరకు దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో కౌన్సిలింగ్ తీసుకోవడం మంచిదన్నారు ,తల్లికి క్షేమం బిడ్డకు రక్షణ తక్కువ ఖర్చు ఉంటుందని అన్నారు , తల్లి శిశువు మరణాల రేటు తగ్గుతుందని తల్లి వెంటనే కొలుకుంటుందని వెంటేనే బిడ్డకు ముర్రు పాలు ఇస్తుంది, తల్లి బిడ్డ మధ్య అనుబంధం ఏర్పడుతుందితల్లి మానసికంగా ఆత్మస్థైర్యం కలిగి పాలు సమృద్ధిగా ఉత్పత్తి అవ్వడం ముర్రు పాలు ఇవ్వడం వలన బిడ్డకు,రోగనిరోధక శక్తి పెరుగుతుంది ,ముర్రు పాలు ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది.బిడ్డకు శ్వాసకోశ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, బిడ్డకు మంచి తెలివి తేటలు, మంచి ఆరోగ్యం ,తరువాతి గర్భం కూడా సాధారణ డెలివరీ అయ్యే అవకాశం తల్లికి రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం తక్కువ , అధిక బరువు పెరగదు సిజేరియన్ కాన్పు వలన అధిక రక్త స్రావం,రక్త హీనత కలుగుతుంది,తల్లికి ఇన్ఫెక్షన్ లు,ఆర్ధికంగా అధిక ఖర్చుతల్లి బిడ్డ మరణాల రేటు పెరిగే ప్రమాదం, డెలివరీ అనతరం తల్లి మత్తు నుండి మేల్కొనడానికి 3 నుండి 4 గంటల పడుతుంది,తల్లి పూర్తిగా కొలుకోవడానికి 6 వారాలు పడుతుంది , ముర్రుపాలు ఇవ్వలేకపోవడం, ముర్రుపాలు రెండు రోజులు మాత్రమే వస్తాయి ,తల్లి బిడ్డ మధ్య అనుబంధం ఉండదు ,తల్లి మానసికంగా సిద్దపడకపోడడం వలన పాలు సరిగా ఉత్పత్తి అవ్వకపోడవం ,ముర్రు పాలు ఇవ్వక పోవడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి తగ్గుతుంది ముర్రు పాలు ఇవ్వక పోవడం బిడ్డకు ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉన్నది, బిడ్డకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు బిడ్డకు తరచూ అనారోగ్యం మరియు తెలివి తక్కువ తనము, తరువాతి గర్భం కూడా సిజేరియన్ డెలివరీ అయ్యే అవకాశాలు ఎక్కువ తల్లికి మానసిక మరియు శారీరక సమస్యలు, తల్లి అధిక బరువు పెరుగుతుంది తేదీలు,సమయాలు పాటించడం వలన బిడ్డ ఆరోగ్యం పై ప్రభావం చూపే అవకాశం ఉన్నది ,కావున ప్రతి ఒక్కరూ తల్లి బిడ్డల సంక్షేమం సాదరణ కాన్పుని ప్రోత్సహించాలని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ డా.వంశీ, గైనెకాలజిస్ట్ డా.అన్నపూర్ణ, ఐసిటిసి సిబ్బంది, స్టాఫ్ నర్సులు, మరియు ఏఎన్ఎం లు , ఆశా వర్కర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదుగురు ఎంఎల్సీల ప్రమాణ స్వీకారం



**అమరావతి, మీ వార్త విలేఖరి – 02 ఏప్రిల్ :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి ఎంపికైన ఐదుగురు శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు,బిటి నాయుడు,కొణిదల నాగేంద్ర రావు(నాగబాబు) పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లచే బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని చైర్మన్ చాంబరులో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు సభ్యులచే శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కె.అచ్చన్నాయుడు,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్,ఉప కార్యదర్శి రాజ్ కుమార్,ఇతర అధికారులు, పలువురు ఎంఎల్ఏలు,ఎంఎల్సిలు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఐసిడిఎస్ సిడిపిఓ తులసి.

**జీలుగుమిల్లి( మీ వార్త ప్రతినిధి ) :** ౦ండలంలోని అంకన్న గూడెం పంచాయతీలోని పూచికపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం సహాయకురాలి పోస్ట్ .పి అంకంపాలెం గ్రామంలో అంగన్వాడి 1 కేంద్రాలలో సహాయకు రాలు పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ తులసి తెలిపారు. 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వారై ఉండాలని పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని ఆమె కోరారు. ఎస్ టి కేటగిరీకి చెందిన వారికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఏప్రిల్ 17 వ తేదీన అన్ని సర్టిఫికెట్లతో సాయంత్రం5 గంటల లోపు బుట్టాయిగూడెం లోని సిడిపిఓ కార్యాలయంలో హాజరుకావాలని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో కామయ్యపాలెం సెక్టర్ సూపర్వైజర్ కె వెంకయ్యమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సోము వీర్రాజు కు అభినందనలు తెలిపిన వారా రాజశేఖర్



**అమరావతి, ఏప్రిల్ 1 (మీ వార్త ప్రతినిధి)** శాసన మండలి సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన బీజేపీ నాయకులు సోము వీర్రాజు కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఆల్ ఇండియా పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్,దళిత వాయిస్ ఎడిటర్ వార రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

# జీడీ పిక్కలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీష దేవి.





**రంపచోడవరం, ఏప్రిల్ 2 (మీ వార్త ప్రతినిధి):** ఏజెన్సీలోని జీడి మామిడి పిక్కల రైతులు దళారుల దగ్గర మోసపోకుండా ఎక్కడికి అక్కడ జీడి మామిడి పిక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు.బుధవారం రంపచోడవరం మండలం పందిరి మామిడి సెంటర్లో
వందన్ వికాస కేంద్రాము ద్వారా జీడిపిక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీలోని జీడి మామిడి పిక్కల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వందన్ వికాస కేంద్రాలు ఏర్పాటు చేసిన జీడిమామిడి పిక్కల కొనుగోలు కేంద్రాలలో దళారుల దగ్గర మోసపోకుండా ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.రంపచోడవరం కేంద్రంలో జీడి మామిడి పిక్కల ప్రాసెస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయుటకు అసెంబ్లీలో కూడా ప్రస్తావించడం జరిగిందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాలు అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ఈ సంవత్సరం సుమారు 100 మెట్రిక్ టన్నుల జీడి మామిడి పిక్కలు కొనుగోలు చేయుటకు మా యొక్క ముఖ్య ఉద్దేశమని అదేవిధంగా వచ్చిన ఆదాయం వందన్ వికాస కేంద్రాల సభ్యులకు సమానంగా పంచడం జరుగుతుందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని జీడి మామిడి పిక్కల రైతులు వందన్ వికాస కేంద్రాలలో జీడిపిక్కలు అమ్మే విధంగా అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఒక్క కేజీ జీడిమామిడి పిక్కలు 150 రూపాయలకు రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని అదేవిధంగా జీడి మామిడి పిక్కలు తీసుకువచ్చిన రైతుల దగ్గర నుండి కేజీ 150 రూపాయలు చొప్పున తూకాలపై అవగాహన కల్పించి కొనుగోలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి
మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో 114 వందల వికాస కేంద్రాలు కలవని అదేవిధంగా 14 జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దళారుల దగ్గర రైతులు మోసపోకుండా ఎక్కడికక్కడ జీడిమాడి పిక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం 100 మెట్రిక్ టన్నుల జీడి మామిడి పిక్కలు కొనుగోలు చేసి ప్రోసెసింగ్ అనంతరం మార్కెట్ పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి దేగలయ్య, డిపిఎంలు అపర్ణ, పరమేశ్వర రావు,ఎపీఎం రాము కామేశ్వర స్వామి, యాంకర్ పర్సన్ రామరాజు వీడి వీకెల సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 10 వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లు

### మీడియా సమావేశంలో తెలిపిన యాజమాన్యం

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,ఏప్రిల్, 2 :** అమలాపురంలోని సుబ్బాలమ్మ టెంపుల్ దగ్గర మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ కొత్త షోరూంను ప్రారంభించింది. అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూంలో విభిన్న డిజైన్లతో తయారుచేసిన అద్భుతమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. ఈ శుభ సందర్భంగా ఏప్రిల్ 10వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తుంది. వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా అందుకుంటారు. అసాధారణమైన హస్తకళలను, అసమాన సేవలను అందిస్తూ, భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించాలనే మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్, తమ ప్రస్థానంలో మరొక ముందడుగును సూచిస్తుందని సంస్థ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ తెలిపారు. ముఖ్య అతిథులుగాశ్రీ వాసంశెట్టి సుభాష్ గారు (కార్మిక, కర్మాగార, బాయిలర్స్ %ఊ% వైద్య బీమా సేవల శాఖ మంత్రి), శ్రీ గంటి హరీష్ మాథుర్ గారు (అమలాపురం-పార్లమెంట్ సభ్యులు), శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు (అమలాపురం-ఎమ్మెల్యే), విచ్చేసి ఈ షోరూమును ప్రారంభించారు. మరియు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అముడా చైర్మన్ అల్లాడి స్వామి నాయడు గంధం పల్లంరాజు, భవన యజమాని కొల్లూరి చినబాబు, పాండిచ్చేరి మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఏడిద శ్రీను,గండి స్వామి, కల్వకొలను తాతాజీ, నల్లా విష్ణు, ,వైసీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీను, చిట్టూరి పెదబాబు, మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, గోవాల రాజేష్, మున్సిపల్ కమిషనర్ కేవివీఎస్ రాజు, మాజీ చైర్మన్ చిక్కాల గణేష్ ఆశెట్టి ఆదిబాబు తిక్కిరెడ్డి నేతాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి మాజీ జెడటిసి అధికారి జయ వెంకటలక్ష్మి , మల్లుల పొలయ్య. వరద సూరిబాబు కౌన్సిలర్ల గండి హరిక




స్వామి దొంగ సుధారాణి చిన్న, ఒంటెదు వెంకన్న నాయుడు మరియు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పట్టణ ప్రముఖులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ మేనేజ్మెంట్ టీం శ్రీ సిరాజ్ పీకే గారు రిటైల్ హెడ్ - రెస్ట్ ఆఫ్ ఇండియా, శ్రీ పెబిన్ గారు కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్ జోనల్ హెడ్, శ్రీ అబిన్ గారు అమలాపురం బ్రాంచ్ హెడ్, వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు ఈ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసులతో ప్రజలు మమేకమై ఉండడం కొరకే పోలీస్ ప్రజా భరోసా..



### పట్టణ సిఐ పి.వీర రాఘవులు..

**సూర్యాపేట ఏప్రిల్ 02:(మీ వార్త):** పోలీసులతో ప్రజలు మమేకమై ఉండడం కొరకే పోలీస్ ప్రజా భరోసా అని పి.వీరరాఘవులు అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 23వ వార్డు రాజీవ్ నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు మొట్టమొదటగా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని రాజీవ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగిందని యువత చెడు అలవాట్లకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు. యువత పోలీస్ రికార్డులలో ఒక్కసారి పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు,విదేశాలకు వెళ్లే విషయంలో పాస్పోర్ట్, వీసా పొందే అనుమతులు ఉండవని ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు. మహిళలను వేధిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్ష పడేలా పోలీస్ దర్యాప్తు ఉంటుందని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపద్దని చిన్నపిల్లలకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకోవాలని, గంజాయి,మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి అలవాట్లు పడితే జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురి కాకుండా బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వన్ టౌన్ ఎస్సై ప్రవీణ్,ఏ ఎస్ఐ వెంకన్న,స్థానిక వార్డు నాయకులు వల్దాస్ జానీ,వల్దాస్ దేవేందర్, వల్దాస్ ఉపేందర్,ఐడి పార్టీ జమిందార్ కరుణాకర్, కృష్ణ, సైదులు, మధు, సొందు, మేఘ్య పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



### మీడియా సమావేశంలో ఈవో యర్రా వెంకటేశ్వరరావు ప్రకటన

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,ఏప్రిల్ 2 :** అమలాపురం పట్టణం మహిపాల వీధిలో పెళ్లిళ్ల వెంకన్నగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 4 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయని ఈవో యర్రా వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగో తేదీన ఉదయం 9.54 గంటలకు స్వామివారిని, అమ్మవారిని పెండ్లి కుమారుని మరియు పెండ్లి కుమార్తెను చేయుట మరియు పసుపుకొట్టుట జరుగును అని తెలిపారు. ఆరవ తేదీన ఆదివారం మధ్యాహ్నం 3.51 గంటలకు ఎదురు సన్నాహాలు అనంతరం సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచణం మరియు అంకురార్పణ ధ్వజారోహణ జరుగును అని తెలిపారు. 8వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 3.15 గంటలకు స్వామివారి రథోత్సవం మరియు తీర్థం జరుగును అని తెలిపారు. 9వ తేదీన సాయంత్రం పొన్నవాహన గ్రామోత్సవం, 10 వ తేదీన మధ్యాహ్నం 4.10 గంటలకు సదస్సు మరియు పండిత సత్కారం అనంతరం ఆలయ కోనేరు నందు శేష వాహనంపై తెప్పోత్సవం అనంతరం అశ్వగంధర్వ వాహనంపై గ్రామోత్సవం జరుగును. 11వ తేదీన శుక్రవారం సాయంత్రం 7.15 గంటలకు హనుమంత వాహన గ్రామోత్సవం జరుగును. 12వ తేదీన ఉదయం 8.02 గంటలకు పూర్ణాహుతి మరియు చక్రస్నానం జరుగుతుంది. 13 వ తేదీన ఆదివారం సాయంత్రం తిరుమంజన సేవ, బుక్కా ఉత్సవం, శ్రీ స్వామి అమ్మవార్లకు ఉయ్యాల సేవా సంఘం శ్రీ పుష్పోత్సవం జరుగుతుందని ఈవో యర్రా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్ మధుసూదన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాదసారధి యూనియన్ నేతలు




**అమలాపురం,మీ వార్త ప్రతినిధి, ఏప్రిల్, 2 :** జయహొ రథసారథి. హైటెక్ బస్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో. ఇటీవల ఏలూరులో రమణ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై కాకినాడకు చెందినటువంటి డ్రైవర్ మధుసూదన్ అకాల మరణం చెందడం జరిగింది. కావున కాకినాడ డ్రైవరు మధుసూదన్ గారి కుటుంబానికి మేము సైతం అంటూ హైటెక్ బస్ డ్రైవర్స్ గ్రూప్ సభ్యులంతా ఏకమై జయహొ రథసారథి. హైటెక్ బస్ డ్రైవర్స్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో 74. వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రమాదవశాత్తు అకాల మరణం చెందినటువంటి కాకినాడ డ్రైవర్ మధుగారు తల్లిదండ్రులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. జయహొ రథసారథి వ్యవస్థాపక అధ్యక్షులు. వాసు యేలేటి గారు. ఐటెక్ బస్సు గ్రూపు ఇన్చార్జ్ రాజమండ్రి ఆనంద్ గారు. జయహొ రథసారథి జనరల్ సెక్రటరీ భూపతి రాజు గారు.. జయంతి ట్రావెల్స్ డ్రైవరు రత్నాజీ గారు. రమణ ట్రావెల్స్ డ్రైవర్ రామకృష్ణ గారు. హైటెక్ డ్రైవర్ అత్తిలి శ్రీను గారు. జగన్ ట్రావెల్స్. పండు గారు మరియు తోటి డ్రైవర్ మిత్రులు పాల్గొనడం జరిగింది.

# కూనవరం మండలంలోని పోలవరం మొదటి పేజ్ 1బి,లో..



**వి.ఆర్.పురం, ఏప్రిల్ 2(మీ వార్త ప్రతినిధి)ది.** 04.04.2025 న ఉదయం11గంటలకు కూనవరం మండలంలోని పోలవరంమొదటి ఫేజ్ 1% లో ముంపుకు గురి అవుతున్న 32 గ్రామాలలో భాగంగా కూనవరంమండలంలోని శబరికొత్తగూడెం,పేదర్కూరు,టేకు బాక,మరియుటేకులబోరు మరియు అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి! వి.ఆర్.పురం, మండలంలోని రాజుపేట, కన్నయిగూడెం,కొప్పలి, సొమ్ములగూడెం,ధర్మ తాళ్ళగూడెం మరియు శబరి రాయిగూడెం గ్రామ లలో భూ సేకరణ మరియు ఆర్ % ఆర్ గ్రామ సభలు నిర్వాసితుల యొక్క గ్రామాలలో నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్,తెలిపారు. బుధవారం ఈగ్రామసభలో ఆర్ఊ%ఆర్ ప్యాకేజీ వివరాలు మరియు భూమికి భూమి,ఆర్ % ఆర్ కాలనీ లకు భూమివంటి అంశాలపై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.అదే విధంగా!ఈగ్రామసభలో ఆర్%ఆర్ ప్యాకేజీ కి అర్హుల మరియు అనర్హుల వివరాలు వెల్లడించడం జరుగుతుంది అని చెప్పారు. సదరు ఆర్%ఆర్ ప్యాకేజీ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే అదే గ్రామ సభలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి ఆర్జీ సమర్పించవచ్చున్నారు.గ్రామస్తులు అందరూ!ఈ గ్రామసభలో పాల్గొని గ్రామ సభలని విజయవంతం చేయవలసిన ప్రాజెక్ట్ అధికారి కోరిన్నారు.తదుపరి వచ్చే వారం మిగిలిన ముంపుకు గురి అవుతున్న గ్రామాలలో కూడా గ్రామసభలు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాము అని పేర్కొన్నారు.

# ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ప్రారంభం.



**ఆలమూరు,ఏప్రిల్ 02, మీ వార్త ప్రతినిధి :-** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం సారథ్యంలో మండల శాఖ అధ్యక్షులు బొంతు లోకేష్ అధ్యక్షతన పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్, కెరియర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు స్థానిక ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఉచితంగా మెటీరియల్ అందించడం, పాలిటెక్నిక్ కోచింగ్ ఇస్తున్నామన్నారు.ఉత్తమ ఫ్యాకల్టీ ద్వారా క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం కోచింగ్ తీసుకున్న విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొల్లంగి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉత్తమ స్థానానికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్థిక కార్యదర్శి వాసా దుర్గాప్రసాద్, ఆలమూరు ఎలక్ట్రికల్ ఏఇ ప్రసాద్, ఆలమూరు మండలం బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు వై వి వి రమణ, వాకా గోవిందరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి.




**ఆలమూరు,ఏప్రిల్ 02, మీ వార్త ప్రతినిధి :-** రాజమండ్రిలోని జాతీయ రహదారిలో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన ఆలమూరులో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో అనుమానాలను కలిగిస్తున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతుని రోడ్డు ప్రమాదంగా చూడకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆయన చనిపోవడానికి గల కారణాలు కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబుకు ఆయన కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల పాస్టర్లు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీడర్ అంబులెన్స్ ద్వారా విశేషాలు




**రాజవొమ్మంగి ఏప్రిల్ 2( మీ వార్త విలేకరి) :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజావొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అత్యవసర మెడికల్ టెక్నీషియన్ ఆవిర్భావ దినోత్సవం ఈ ఎం టి సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీనివాసు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్డు సక్రమంగా లేకపోయినా గ్రామాలలో లీడర్ అంబులెన్స్ సేవలు రోగులను సకాలంలో ఆసుపత్రికి చేర్చడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తక్షణమే రోగులకు సహాయం పడుతుందని తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో విశేషమైన సేవలు అందిస్తున్నారని సిబ్బందికి అభినందించారు.

# గూడూరు మండలం ప్రతి గ్రామంలో సి. సి. రోడ్లు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



### పెడన ఎమ్మెల్యే కాగిత

**గూడూరు మీ వార్త విలేఖరి:** గూడూరు మండలం రామన్నపేట గ్రామ పంచాయితీ లో సిమెంట్ రోడ్డును ప్రారంభించిన పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పోతన స్వామి నాయుడు డి సీ చైర్మన్, ఎస్సీ నాయకులు గోపి నాగబాబు, గూడూరు సర్పంచ్ లింగం సులోచన రాణి, ఎన్ ఎ బేగ్, గోరుపర్తి ఫణి బేతాళ స్వామి బాసం శెట్టి దుర్గారావు, రామన్న పేట యువత, నాయకులు, టి డి పి నేతలు సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి సచివాలయంలో మినిస్టర్ సవితమ్మ తో మీటింగ్ పెట్టడం జరిగింది.



**విజయవాడ, ఏప్రిల్ 02( మీ వార్త ప్రతినిధి) :** ధర్మవరం,18 వ వార్డు ఇంచార్జ్ కత్తుల బాబ్జి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. విజయవాడ మా ఎంబీసీ అమరావతి సచివాలయం లో బీసీ మినిస్టర్ సవితమ్మ అక్క రాష్ట్ర కన్వీనర్లు జిల్లా కన్వీనర్లు తో మీటింగ్ పెట్టుకోవడం జరిగినది.

# చెరువులను ఆక్వా జోన్లో చేర్చేందుకు చర్యలు.



ఏవో లక్ష్మి లావణ్య, పిషరీష్ అసిస్టెంట్ హెలీనా.

**ఆలమూరు,ఏప్రిల్ 02, మీ వార్త ప్రతినిధి:-** తవ్వి వదిలేసిన వివిధ రకాల చెరువులను ఆక్వా జోన్లో చేర్చేందుకు చర్యలు చేపట్టినట్లు ఏవో ఎస్.లక్ష్మి లావణ్య, పిషరీష్ అసిస్టెంట్ హెచ్.హెలీనా అన్నారు. మండలంలోని చొప్పెల్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ డేవిడ్ రాజు అదేశాల మేరకు సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన చెరువులు గల రైతులతో బుధవారం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామ పరిధి రెవెన్యూ భూమిలో 12 మంది రైతులకు చెందిన య 8.88 సెంట్లు పరిధిలో 8 చెరువులు ఉన్నాయన్నారు. వాటిని వారి అనుమతితో ఆక్వా జోన్లో చేర్చనున్నట్లు వారు వివరించారు. అలాగే మండల పరిధిలో ఆయా గ్రామాల్లో గల రైతులు వివిధ కారణాలతో తవ్విన చెరువులను గుర్తించి వాటిని ఆక్వా చెరువులుగా తీర్చి దిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, కార్యదర్శి ఎం.వెంకట్ రెడ్డి, నాయకులు దంగేటి బాపనయ్య నాగిరెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ఈ కేవైసీ తప్పనిసరి..




**ఆలమూరు,ఏప్రిల్ 02, మీ వార్త ప్రతినిధి :-** మండలంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రేషన్ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడానికి, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) దుర్వినియోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ ప్రక్రియను ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. అయితే రేషన్ కార్డుల ఈ-కేవైసీ ప్రక్రియ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. ఈ వ్యవధిలోపు రేషన్ కార్డు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమైతే పీడీఎస్ కింద ఆహార ధాన్యాల సబ్సిడీలు నిలిపివేయబడతాయన్నారు. ఈ ప్రక్రియను స్థానిక ఎండియూ ఆపరేటర్లు,రేషన్ డీలర్ల వద్ద పూర్తి చేసుకోవాలన్నారు.ఇప్పటికే ఈ కేవైసీ పూర్తికాని పేర్లను నమోదు చేసుకున్నారన్నారు.అలాగే చిన్నారులకు, వృద్ధులకు ఈ కేవైసీ వేలిముద్రలు నమోదు కానీ ఎడల ఐరిష్, పేస్ థంబ్ వంటి ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేశారన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కుడిపూడి దుర్గాప్రసాద్ ను పరామర్శించిన బండారు శ్రీనివాస్



**ఆలమూరు,ఏప్రిల్ 02, మీ వార్త ప్రతినిధి:-** ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కుడుపూడి దుర్గాప్రసాద్ తండ్రి కుడుపూడి సత్యనారాయణ (65) ఇటీవల అనారోగ్యాల కారణంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్. దుర్గాప్రసాద్ ఇంటికి స్వయంగా వెళ్లి వారి తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బండారు శ్రీనివాస్ వెంట గారపాటి త్రిమూర్తులు,సలాది నాగేశ్వరరావు, సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాష్, (జెపి) గారపాటి శ్రీనివాస్,మాకిరెడ్డి రామకృష్ణ, నామాల సుబ్బారావు, గుడివాడ నరేష్, నాగిరెడ్డి మహేష్, తదితరులు ఉన్నారు.

# అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం.

శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవికి ఆహ్వాన పత్రిక




**వి.ఆర్.పురం, ఏప్రిల్ 2(మీ వార్త ప్రతినిధి)**శ్రీసుందర సీతారామ చంద్రస్వామివారి వసంతపక్ష తిరుకల్యాణమహెూత్సవంకు, రంపచోడరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషా భాస్కర్,కి ఆహ్వాన పత్రిక అందించి తప్పకుండ రావాల్సిందిగా ఆహ్వానిచామని నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బీరక సూర్య ప్రకాశ్ రావు,స్పష్టం చేశారు.బుధవారం తెలుగుదేశం పార్టీ,అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,ఆదేశానుసారం వెళ్లి ఆహ్వానిచామనివివరించారు.రామవరంగ్రామ శాఖ అధ్యక్షులు గొర్రె వెంకటేశ్వర్లు మరియు కార్యకర్తలు ఆహ్వాన పత్రిక అందించిన వారిలో ఉన్నారు.

# పదవ తరగతి యు టి ఎఫ్ మోడల్ పేపర్స్ విద్యార్థులకు మంచి ఉపయోగాన్ని కలిగించాయి. సెట్టిపి జయ చంద్రారెడ్డి.

**ధర్మవరం,( శ్రీ సత్య సాయి జిల్లా) ఏప్రిల్02( మీ వార్త ప్రతినిధి) :** మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులకు యుటిఎఫ్ తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడి, ఉత్తీర్ణత తో పాటు అధిక మార్కులు వచ్చే అవకాశం రావడం పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులుతెలిపారుసెట్టిపి జయచంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ వికాసంలో యుటిఎఫ్ ప్రముఖ పాత్ర వహించిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్షల్లో యుటిఎఫ్ తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్లో అన్ని విషయాలలో 70 మార్కులకు పైగా రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇందులో భాగంగా తెలుగులో 74 మార్కులు, హిందీలో 85 మార్కులు, ఆంగ్లంలో 43 మార్కులు, గణితములో 85 మార్కులు, ఫిజికల్ సైన్స్ అండ్ బయాలజీ సైన్స్ లో



76 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 74 మార్కులు రావడం జరిగిందని తెలిపారు. విద్యారంగ వికాసములో యుటిఎఫ్ గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమంలో కూడా అగ్రగామి సంఘముగా ఉంటూ విద్యార్థుల వికాసం కోసం కృషి చేస్తున్న సంఘం యుటిఎఫ్ అని తెలిపారు. పదవ తరగతి పుస్తకాలను చదువుతూనే పరీక్షలు దగ్గరగా వచ్చేటప్పటికి విద్యార్థులకు కరదీపికగా భరోసాను ఇచ్చే విధంగా తాము మోడల్ టెస్ట్ పేపర్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్లను సీనియర్లు తయారు చేయడం జరిగిందని, ఇంతటి మార్కులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో 1,59,000 ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు, 25,000 మంది తెలుగు మీడియం విద్యార్థులకు మా మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్లు ఇంత ఆదరణ పొందడానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రధాన భూమిక పోషించడం జరిగిందని వారు తెలిపారు. యుటిఎఫ్ చేపట్టిన ఏ పని అయినా సరే చిత్తశుద్ధితో అందరికీ ఉపయోగపడే తీరులో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# కాళ్లకూరి వారి కి తిరుపతి వేదిక్ యూనివర్సిటీ ప్రశంసా పత్రం

**ఆలమూరు,ఏప్రిల్ 02, మీ వార్త ప్రతినిధి:-** ప్రముఖ శైవాగమ వేద పండితులు ఆలమూరు విక్రమ బట్టీశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకూరి సూరి పండు కి తిరుపతి శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శైవాగమ పండిత ప్రశంసా పత్రం బుధవారం తిరుపతిలో అందజేశారు. గత 21 రోజులుగా జరుగుతున్న ఆన్లైన్ క్లాసుల్లో వేదిక్ యూనివర్సిటీ ద్వారా శైవాగమ, వైఖానస, పాంచరాత్ర ఆగమశాస్త్ర విభాగాలలో నిర్వహించడం జరిగింది. ఈ క్లాసులలో పాల్గొన్న వారికి పరీక్ష నిర్వహించి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి తిరుపతిలో వేదిక్ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రశంస పత్రాలతో పాటు గుర్తింపు పత్రాలను అందించారు.ఈ క్లాసులలో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన కాళ్లకూరి సూరి పండు కి శైవాగమ శాస్త్ర విభాగంలో గుర్తింపు పత్రాలను ప్రశంసా పత్రం, గుర్తింపు పత్రం లను అందజేశారు. గతంలో సూరి పండు అనేక ప్రశంస పత్రాలు పొందిన విషయం విధితమే.శైవాగమ గుర్తింపు పత్రం స్వీకరించిన కాళ్ళకూరి సూరి పండు ని ఆలమూరులో పలువురు నాయకులు ఆలమూరి కి సంబంధించిన మహిళా భజన మండలి సభ్యులు అభినందించారు.




# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందాలి. ఆర్డీవో అఖిల

**రామచంద్రపురం ఏప్రిల్ 2(మీ వార్త ప్రతినిధి) :** గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ఏర్పడిన గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలందరికీ ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఫలాలను పౌర సేవలను అర్హులందరికీ పారద ర్శకంగా అందిం చాలని ఆర్డీవో దేవరకొండ అఖిల గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిధిలోని ద్రాక్షారామం టు గ్రామ సచివాలయా న్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు సిబ్బంది యొక్క హాజరు రికార్డుల నిర్వహణ రిజిస్టర్ల నిర్వహణ ను స్వయంగా ఆమె పరిశీలించారు. అదేవిధంగా పౌరులకు అందిస్తున్న పౌరసేవలు పూర్తి స్థాయిలో అందు తున్నది లేనిది అనే విషయాలను లబ్ధిదారుల ద్వారా ఆరా తీశారు సచివాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజానీకంతో స్నేహభా వంతో మర్యాదపూర్వ కంగా వ్యవహరిస్తూ సచివాలయ వ్యవస్థ పనితీరు పట్ల విశ్వస నీయతను పెంపొందిం చాలన్నారు ప్రజలకు అందుబాటులో ఉండి, పౌరులకు అవసరమైన సేవలను సకాలంలోఅం దించాల్సిన బాధ్యత సచివాలయసిబ్బందిపై ఉందన్నారు.సచివాలయ సిబ్బంది విధులను సక్ర మంగా నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలుప్రజలకుచేర్చడంతో పాటు ప్రజలకు వ్యవహరించాలన్నారు. పారదర్శకంగా అందించి జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు ఈ సచివాలయ వ్యవస్థ పూర్వపు పంచాయతీ సమితి వ్యవస్థకు అను గుణంగా రూపొందించబ డిందని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పౌర సేవలను ఇంటిముంగిటే అందించి వ్యవస్థ ఆశయాలను నెరవేర్చాలని సూచిం చారు. అనంతరం మండల పరిధిలోని వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆమె తనిఖీ చేశారు ముందుగా హాజరు పట్టిని పరిశీలించి వైద్యులు సిబ్బంది సక్రమంగా విధులకు హాజరవుతున్నది లేనిది పరిశీలించారు అదేవి ధంగా సమయ పాలనతో రోగులకు సేవలు అంది స్తున్నది లేనిది రోగుల ద్వారా ఆరా తీశారు అవుట్ పేషంట్ రిజిస్టర్ లను తనిఖీ చేసి ఎంత మంది రోజువారి రోగులు వైద్య సేవల నిమిత్తం వస్తున్నది పరిశీలించారు. అలాగే ప్రసూతి విభాగం లో నెలవారీగా కాన్పులు ఎన్ని నిర్వహిస్తున్నది రికార్డుల ఆధారంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులైన జ్వరాలు ఇతర వ్యాధుల తీవ్రతను వైద్యులను అడిగి తెలు సుకున్నారు ల్యాబ్ లో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నది లేనిది పరిశీలించారు మందులు విభాగంలో అన్ని మందులు ఆసు పత్రిలో ఇస్తున్నారా లేదా బయటకు వెళ్లి రోగులను తెచ్చుకోమం టున్నది రోగుల ద్వారా ఆరా తీశారు ఈ సందర్భంగా తనిఖీ



అనంతరం ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ తీరును మెరుగుపరచాల్సిన అవసరం ఉందని రికార్డుల ఆధారంగా చిన్నపాటి లోపాలను గుర్తించడం జరిగిందని వాటిని సరి చేసుకోవాలని వైద్యాధికారులకు హిత వు పలికారు. అనారో గ్యాలతో వచ్చే రోగులకు సంతృప్తి కొలమానంగా వైద్య సేవలు నిర్వహణ తీరు ఉండాలని ప్రభుత్వం పదేపదే చెబుతుందని ఆ దిశగా వైద్యులు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె స్పష్టం చేశారు ఈ కార్య క్రమాలలో ఎంపీ డీవో పద్మావతి ఈవో పీఆర్డి సెల్టన్ రాజు సర్పంచ్ అరుణ వైద్యులు డాక్టర్ ప్రసన్న డాక్టర్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రవీణ్ పగడాల మృతి పై న్యాయ విచారణ జరిగించాలని క్రైస్తవ సంఘాల డిమాండ్




**రామచంద్రపురం, ఏప్రిల్ 2(మీ వార్త ప్రతినిధి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బుధవారం రామచంద్రపురం నియోజవర్గం కాజులూరుకే గంగవరం రామచంద్రపురంమండలాలు క్రైస్తవ సంఘాలు మరియు దళిత నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. గత కొన్ని రోజులుగా పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సోషల్ మీడియాలో క్రైస్తవులలో అనుమానాలు పుట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల శాంతియుత ర్యాలీలు చేయడం జరుగుచున్నాయి. పాస్టర్స్, సువార్తికులు క్రైస్తవ నాయకులు , సంఘాలు, విశ్వాసులు , రాజకీయ నాయకులు రామచంద్రపురం రాజగోపాల్ సెంటర్ నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు నినాదాలు పలుకుతూ ఆర్డీవో కార్యాలయం చేరుకుని క్రైస్తవ నాయకులు వినతి పత్రం అందజేశారు. నాయకులు మీడియాతో వారి యొక్క డిమాండ్లు తెలియజేశారు. పోలీసు వారి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ర్యాలీ జరిగింది.

# తల్లిదండ్రులకు సీ.ఐ భీమరాజు కీలక సూచనలు



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, ఏప్రిల్, 2 :** పి.గన్నవరం సీఐ భీమరాజు పిల్లల తల్లిదండ్రులకు బుధవారం సూచనలు చేశారు. వేసవి సెలవులు రానుండడంతో పిల్లలకు బైకులు ఇచ్చి వారి జీవితాలను నాశనం చేయొద్దని సూచించారు. అవసరమైతే సాంస్కృతిక కార్యక్రమాలలో మరియు క్రీడలలో వారికి ప్రావీణ్యం కల్పించాలని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగితే దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు.



పుల్లల చెరువు. మండలం మల్లపాలెం గ్రామము. శనగ. సుబ్బారెడ్డిస్వామి తిరుణాల్లా ఘనంగా నిర్వహించనున్నారు. 3.-4-2025.రోజున ప్రభలు. ఏర్పాటు. చేయనున్నారు

# సెంట్రల్ వర్శిటీ విద్యార్థులకు మద్దతుగా సెలబ్రెటీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని 400 ఎకరాల పచ్చని భూమిని కాపాడాలంటూ కొన్ని రోజులుగా ఆందోళన జరుగుతోంది. కంచ గచ్చిబౌలిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ లోపల ఉన్న ఈ భూములను అభివృద్ధి పేరట ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. అయితే పచ్చదనం, వన్య ప్రాణులు ఉన్న ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పేరిట నాశనం చేయొద్దంటూ కొన్ని రోజులుగా విద్యార్థులు, వివిధ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ ఆదివారం రా?త్రి క్యాంపస్‌లో భూమిని చదును చేయడానికి ప్రయత్నం చేసినప్పుడు పెద్ద గొడవే జరిగింది. ఆందోళన చేసిన విద్యార్థులను అరెస్ట్ చేశారు. ప్రభుత్వం ప్రొక్లెయిన్లతో చెట్లను తొలగిస్తున్నప్పుడు.. కొన్ని పక్షులు అరుస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని షేర్ చేస్తూ ఈ భూమిని పరిరక్షించాలని కొంతమంది సెలబ్రిటీలు కూడా కోరుతున్నారు. ఇప్పుడు యాంకర్ రష్మీ కూడా అదే డిమాండ్ చేసింది. యాంకర్, నటి రష్మి గౌతమ్ తన ఇన్ స్టాలో ఓ వీడియోను విడుదల చేసింది, అందులో ఆమె ప్రభుత్వాన్ని హెచ్‌సీయూ విషయంలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు పక్షులు , జంతువులను గుర్తుంచుకోవాలని కోరింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక క్లిప్‌ను యాడ్ చేసి రష్మి గౌతమ్ ఈ వీడియోను పోస్ట్ చేసింది, అందులో హెచ్‌సీయూ దగ్గర ఉన్న భూమిపై చెట్లు నరికివేస్తుండగా.. అక్కడ ఉన్న నెమళ్లు దారుణంగా ఏడుస్తున్నట్లు చూపించారు. "నేను ఈ వీడియోను పోస్ట్ చేసిన తర్వాత నాకు చాలా వ్యతిరేకత వస్తుంది. అయితే, ఈ వీడియో ఏ రాజకీయ ఆలోచనా విధానానికి వ్యతిరేకం కాదు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ లేదా మన దేశంలోని ఏ అభివృద్ధి పనులకు వ్యతిరేకంగా కూడా నేను ఈ వీడియోను పోస్ట్ చేయడం లేదు." అన్నారు. ఆ తర్వాత ఆమె... "హెచ్‌సీయూలో జరుగుతున్న పోరాటం అందరికీ తెలుసు. అందరూ సోషల్ మీడియాలో ఆల్ ఐస్ ఆన్ హెచ్‌సీయూ అని పోస్ట్ చేస్తున్నారు. నేను చాలా కంఫర్టబుల్‌గా నా అపార్ట్‌మెంట్ నుంచి ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను. ఈ అపార్ట్‌మెంట్ నిర్మించినప్పుడు, చాలా చెట్లు మరియు జంతువులు చనిపోయి ఉంటాయని నాకు కూడా తెలుసు. ఇప్పుడు నేను ఇక్కడ కూర్చుని.. ఈ వీడియోను



చేసేసి... ఏది సరైనది, ఏది తప్పు అని మాట్లాడటం చాలా సులభం." అని కామెంట్ చేసింది. కానీ ఒక సామాన్యురాలిగా, ఈ సమస్య ఎందుకు వచ్చిందనే దాని గురించి అంత డీటైయిల్డ్‌గా తెలీదు అని పేర్కొంటూ, "దాని చట్టపరమైన అంశాలు ఏమిటి అన్న దానిపై నాకు అంతగా అవగాహన లేదు." అన్నారు.

**మనం మారడానికి ఇది అవకాశం**

కంచ గచ్చిబౌలి భూ వివాదంపై చాలా మంది సెలబ్రిటీలు మాట్లాడారు. కల్కి డైరక్టర్ నాగ అశ్విన్, బహు?భాషా నటుడు ప్రకాశ్‌రాజ్, నటి రేణూ దేశాయ్ వంటి వారు ఇది సరైంది కాదన్నారు. తెలుగులో సెలబ్రిటీ యాంకర్‌గా ఉన్న రష్మి కూడా ఇప్పుడు ఆ జాబితాలో చేరింది. తనకు రాజకీయాలతో సంబంధం లేదని.. కేవలం మూగ జీవాల ఆవేదన చూడలేకనే ఇలా మాట్లాడుతున్నా అని ఆమె చెప్పుకొచ్చింది. ముందు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. కనీసం పక్షులు, జంతువులు అరుస్తున్న వీడియో చూశాక అయినా మారాలని కోరింది. "సాధారణ వ్యక్తిగా, నిన్న రాత్రి విడుదలైన ఆ వీడియోలో ఆ పక్షులన్నీ ఏడుస్తున్న శబ్దం విన్న తర్వాత – ఆ పక్షులు, నెమళ్లు మాత్రమే కాదు, అక్కడ నివసిస్తున్న మరెన్నో జాతుల జింకలు జంతువులు ఉన్నాయి. ఇది మనల్ని మనం తిరిగి సరిచేసుకునే అవకాశం కావచ్చు." అన్నారు. వేసవి లో ఎండలు పెరుగుతున్న ఈ టైమ్‌లో "ఆ జంతువులను మరియు పక్షులను వాటి ఇళ్ల నుండి వెళ్లగొట్టడం ఎంతవరకు సరైనదో నాకు తెలియదు."ఇప్పటికైనా ఈ విషయాన్ని మరోసారి ఆలోచించాలని రష్మీ కోరింది. " మీకు పవర్ ఉంది. ఆ జంతువులను పునరావాసం చేయడానికి అవకాశం ఉన్న ఏకైక ఆప్షన్ కూడా మీరే కాబట్టి, నేను మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను, దయచేసి ఆ జంతువులు, పక్షులను కూడా గుర్తుంచుకోండి. మీరు తదుపరి నిర్ణయాలు తీసుకునేటప్పుడు వాటిపట్ల పాజిటివ్‌గా ఉండండి, ఈ విషయం మన ప్రభుత్వానికి చేరుకుని వారు ఈ జంతువులను పునరావాసం చేసి తర్వాత వారి తదుపరి చర్య తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. మంచి కోసం ఆశిద్దాం." వీడియోను ముగించారు.

## అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు ద్వార సన్నబియ్యం

# తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం

**మేడ్చల్ మల్కాజిగిరి :** ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్ ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి కృష్ణారావు గారి రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని.బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారు అని వారు దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలి అని ఉద్దేశం తో ఈ సన్న బియ్యం పథకం ప్రారంభించారు అని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడనీ రాష్ట్రంలో



మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు 1983లో ఎన్.టి. రామారావు గారు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం, రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించింది అన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేపట్టని పని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నర్సింహా చారి, ఎండీ నయీమ్, మైసయ్య యాదవ్, శేషుపాల్ సింగ్, బాణాల వెంకటేష్, కర్రేమ్మ తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించిందా?

**బిజెపి తెలంగాణ ప్రధాన అధికార ప్రతినిధి ఌ మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాస్**

**హైదరాబాద్ ఏప్రిల్ 2** రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గచ్చిబౌళిలోని హైదరాబాద్ యూనివర్సిటి సమీపంలో ఉన్న 400 ఎకరాల విలువైన భూములను విక్రయించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రధాన అధికార ప్రతినిధి ఌ మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థుల నుండి విస్తృతంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల భద్రత, వారి హక్కుల రక్షణ. కానీ, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని పూడ్చేందుకు ప్రభుత్వ భూములను అమ్మాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. భూములను అమ్మడం ద్వారా ప్రభుత్వానికి అస్తిత్వం ఎలా లభిస్తుంది అని సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.హెచ్ సీయూలో భూముల అమ్మకానికి వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ దిశగా, ప్రజల ప్రయోజనాలను రక్షించే లక్ష్యంతో విద్యార్థులు నిరసన తెలిపారని, అయితే పోలీసులు విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని ఎన్.వి. సుభాష్ మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఆయన ఖండించారు. దీన్ని



ప్రజాస్వామిక హక్కులపై చేయబడిన అనాగరిక దాడిగా ఆయన పరిగణించారు.ఈ సందర్భంగా.. చరిత్రను స్మరించుకుంటూ, 2007–08లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూమిని ఢిల్లీ కి చెందిన రియల్ ఎస్టేట్ డెవలపర్‌కు అప్పగించాలని ప్రయత్నించిందని.. అప్పటికీ రేవంత్ రెడ్డి ఎఆఖ నాయకుడిగా ఈ ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించారని.. మరి ఇప్పుడు ఎందుకు ఆయన భిన్నంగా వ్యవహరిస్తున్నారని సుభాష్ ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే వారు ఇప్పుడు తన గత నిర్ణయాలను వదిలి ఆర్థిక అవసరాల పేరుతో ప్రజల భూమిని అమ్మడానికి ముందుకు వస్తున్నారా? అని సుభాష్ ప్రశ్నించారు.ఃఏఖ ప్రజా ఆస్తుల విక్రయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోం దని సుభాష్ వెల్లడించారు. ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఉండాలి. కానీ ఇలా పబ్లిక్ అసెట్స్‌ను వేలం వేసి ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడాలని పాలకులు భావిస్తున్నారంటే, ప్రజలు ఇలాంటి నిర్ణయాలను ఎప్పటికీ మన్నించరని రేవంత్ ప్రభుత్వాన్ని ఎన్.వి.సుభాష్ హెచ్చరించారు.

## బీసీ హక్కుల సాధనకై న్యూఢిల్లీ ధర్నా ప్రభుత్వం తనకు అనుకూలంగా మార్చుకునే వైనం

**రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు**

**హైదరాబాద్ :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా ముందడుగు వేయకుండానే,రాష్ట్ర గవర్నర్‌తో బీసీ బిల్లులను ఆమోదింపజేసే ప్రయత్నాన్ని సీరియస్‌గా చేయకుండా, రాజకీయ ప్రహసనంగా వ్యవహరించడాన్నిరాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తప్పు పట్టారు.కేంద్ర ప్రభుత్వం బీసీల విషయమై గణనీయంగా చేసింది ఏమీ లేదు. బీసీలకు అనుకూలంగా వ్యవహరించలేదు.దేశం మొత్తం బీసీలు కులగణనను డిమాండ్ చేస్తుంటే కూడా కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరం.అయినా, ఈ సమయంలో కేంద్రంపై విమర్శలు చేయడం సరైనది కాదు.బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్పించేందుకు కేంద్రంతో సుహృద్భావం వ్యవహరించి, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉంది," అని డా. వకుళాభరణం స్పష్టం చేశారు.ఢిల్లీలో బీసీ సంఘాలు నిర్వహించిన ధర్నా శాంతియుతంగా, నిబద్ధతతో సాగిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్లే ధర్మపోరాటంగా అభివర్ణించారు.బీసీలు చేస్తున్నది ధర్మపోరాటమేనని, ఇది రాష్ట్రంలో బీసీ చైతన్యానికి ప్రతీకగా, రానున్న రోజులలో రాజ్యాధికార సాధనకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.అయితే, ఆ ధర్నాను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ప్రజాప్రతినిధులురాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.బిల్లులు గవర్నర్ ఆమోదం పొందకముందే ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేయడం వల్ల బీసీలకు న్యాయం జరగదని,ప్రజలను తప్పుదారిలో నడిపించే అవకాశాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం సముచితం కాదు అని డా. వకుళాభరణం తెలిపారు.రాష్ట్రంలో కుల గణన చేపట్టడం గొప్ప విషయం.అయితే ఎన్నో సూచనలు చేసినప్పటికీ, పెడ చెవినా రాష్ట్ర ప్రభుత్వం తనదైన నిర్లక్ష్య వైఖరిని కొనసాగించడం పట్లమేము వ్యతిరేకం వ్యక్తం చేయక తప్పడం లేదు. జరిగిన పొరపాట్లను సరైన రీతిలో సరిదిద్దే పని చేయలేదు," అన్నారు డా. వకుళాభరణం.56 శాతం జనాభా ఉన్నా? 21 శాతం మాత్రమే రిజర్వేషన్తెలంగాణలో బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉన్నా, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ 29 శాతానికి మించదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రస్తుతం 21 శాతమే రిజర్వేషన్ ఉంది.ఈ అసమానతల నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లులను శాసనసభ, మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించినట్టు గుర్తు చేశారు.కుల గణాంకాల ఆధారంగా తీసుకొచ్చిన ఈ బిల్లులు శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు.గవర్నర్ ఆమోదం తర్వాతే కేంద్రం చర్యలుతమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చినట్టు,తెలంగాణ బిల్లును కూడా కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటే గవర్నర్ ఆమోదం అనంతరం చట్టం అమల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.గవర్నర్ ఆమోదం లేకుండానే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజ్యాంగ వ్యవస్థకు విరుద్ధమని హెచ్చరించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం ఆందోళనకరంబిల్లులు తెచ్చినప్పటికీ, వాటి అమలుకు అవసరమైన ప్రక్రియలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.గవర్నర్ ఆమోదం కోసం అధికారిక కృషి లేకుండా, ప్రత్యక్ష న్యాయ చట్ట ప్రక్రియలు చేపట్టకుండా,ప్రజల్లో కేంద్రంపై వ్యతిరేకత సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం నిర్వీర్యతకు దారితీస్తుందని హెచ్చరించారు.బీసీ హక్కులను నిర్వీర్యంగా మారకుండా రక్షించాలంటే ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గాన్ని అనుసరించాలని డా. వకుళాభరణం అన్నారు.చివరగా?"42 శాతం రిజర్వేషన్ సామాజిక న్యాయం సాధనలో కీలకమైన అడుగు.దీనిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సమంజసం కాదు.గవర్నర్ ఆమోదం వచ్చిన తర్వాతే కేంద్రంతో చర్చలు జరిపి, పార్లమెంట్ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలి.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రామాణిక గణాంకాలు, న్యాయపరమైన నివేదికలు, విధివిధానాలు సిద్ధం చేయాలి.పార్లమెంట్ రెండు సభల్లో ఆమోదం పొందే ప్రక్రియను తేలికగా తీసుకోవడం అనవసరం.రాజకీయ ప్రచారాలతో కాదు, చట్టపరమైన ధోరణితో, కేంద్రంతో సుహృద్భావంతో ముందుకు సాగాలి.లేకపోతే బీసీలకు అన్యాయం జరగే ప్రమాదం లేకపోలేదు," అని డా. వకుళాభరణం హెచ్చరించారు.

## గ్రామోద్యోగ్ వికాస్ యోజన 2024-25 పథకం ద్వారా యంత్రాల పంపిణీ

**జగిత్యాల :** కుల వృత్తిని బలోపేతం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయనున్న పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ కోరారు. కుంభార సశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకంలో ఆధునిక యంత్రంపై కుండలు తయారీలో శిక్షణ పొందిన 20 మంది లబ్దిదారులకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమ కమిషన్ ఆధ్వర్యంలో మంజూరైన యంత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం జగిత్యాల జిల్లా కుమ్మరి సంఘం ఏర్పాటు చేసింది.. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని దరూర్ క్యాంపు లోని కుమ్మరి సంఘం భవనంలో మాస్టర్ ట్రైనర్ ఉప్పులూటి వినయ్, జిల్లా అధ్యక్షుడు కృష్ణ చేతుల మీదుగా ఆదునిక యంత్రాలను పంపిణీ చేయడంతో పాటు శిక్షణ పొందిన సర్టిఫికేట్లను అందజేసి మాట్లాడారు కుమ్మర కుల వృత్తిని బలోపేతం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయనున్న పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కుమ్మరులు తయారు చేసిన కుండలను, ఇతర పాత్రలను విక్రయించేలా ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి మహిపాల్, కోశాధికారి సిరికొండ రాజన్న, మెట్ పల్లి, ధర్మపురి డివిజన్ అధ్యక్షులు మర్రిపెల్లి శంకర్, రాధారపు రాజేశం, నాయకులు సిరికొండ శ్రీనివాస్, మొండయ్య, రమేష్, నరేష్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం ఎస్పి అఖిల్ మహాజన్

**అదిలాబాద్ :** మహిళలకు ఎలాంటి సమస్యలున్న ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలి మహిళలు కళాశాలల నందు ఉద్యోగ స్థలాల నందు వేధింపులపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలి. షీ టీం ను సంప్రదించవలసిన నెంబర్ 8712659953 గత నెలలో జిల్లా వ్యాప్తంగా 34 అవగాహన కార్యక్రమాలు, 3 – ఈ పెట్టి కేసులు, 1 ఎఫ్ఐఆర్ కేసు నమోదు:



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలియజేశారు. మహిళలు, విద్యార్థిని లకు ఉద్యోగస్థలాల నందు కళాశాలల నందు ఎలాంటి సమస్యలున్న వేధింపులు ఉన్న జిల్లా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. షీ టీం బృందాలని సంప్రదించడానికి 24 గంటలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ను 8712659953 తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గత నెలల నందు 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఫిర్యాదులు అందిన వాటిలో మూడు ఈ పెట్టి కేసులు మరియు మావల పోలీస్ స్టేషన్ నందు ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఐదుగురు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా గల అన్ని పాఠశాలలు కళాశాలలో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థినిలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, మహిళలపై సైబర్ నేరాలు జరుగు పద్ధతులను, మహిళా చట్టాలపై నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు.

# బిజినెస్

## మార్కెట్లలో టారీఫ్‌ల అల్లకల్లోలం



దలాల్ స్ట్రీట్‌లో అమెరికా ప్రతీకార సుంకాల భయాలు అల్లకల్లోలం సృష్టించాయి. ఈ దెబ్బతో ఆర్థిక సంవత్సరం 2025-26 తొలి రోజు మంగళవారం ఒక్క పూటలోనే రూ.3.44 లక్షల కోట్ల మదుపర్ల సంపద హరించుకుపోయింది. ట్రంప్ నిర్ణయాలు ముఖ్యంగా ఐటి కంపెనీల ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయనే అంచనాలు ఆ రంగం షేర్లను కుప్పకూలేలా చేశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 1,390 పాయింట్లు లేదా 1.80 శాతం పతనమై 76,024కు పడిపోయింది. సెన్సెక్స్ 76,882.58 పాయింట్ల నష్టం వద్ద ప్రారంభం కాగా.. ఓ దశలో 75,912 కనిష్టాన్ని తాకింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ-50 సూచీ 353.65 పాయింట్లు లేదా 1.5 శాతం కోల్పోయి 23,166కు దిగజారింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.44 లక్షల కోట్లు ఆవిరి.. రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. మరోవైపు చమురు ధరలు భగ్గుమన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురు దిగుమతి ప్రధాన దేశంగా ఉండటంతో ధరల పెరుగుదల మార్కెట్లపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాలను చవి చూశాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. విఐలో కేంద్రం తన వాటాను 22.6 శాతం నుంచి 49 శాతానికి పెంచకునేందుకు అంగీకరించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు 20 శాతం మేర లాభపడ్డాయి. ఎన్ఎస్ఇలో 20.15 శాతం ఎగిసి రూ.8.17 వద్ద ముగిసింది.

## పెరిగిన 900 రకాల మందుల ధరలు



దేశంలో 900 రకాల ఔషధ ధరలు తాజాగా పెరిగాయి. వీటిలో యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, గుండె జబ్బులు, మధుమేహానికి సంబంధించిన అత్యవసర మందులున్నాయి. పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) వెల్లడించింది. 2023తో పోల్చితే 2024లో నమోదైన టోకు ద్రవ్యోల్బణం సూచీ ఆధారంగా ఔషధ ధరలను గరిష్టంగా 1.74 శాతం పెంచినట్లు ఎన్‌పిపిఎ వెల్లడించింది. యాంటిబయాటిక్ అజిత్రోమైసిన్ 250 ఎంజి ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500ఎంజి ధర రూ.23.97కు పెరిగింది. అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన యాంటీబయాటిక్ డ్రై సిరప్ ధర ఒక్కో ఎంఎల్ గరిష్ఠ ధరను రూ.2.09గా నిర్ణయించారు. పెయిన్ కిల్లర్ డైక్లోఫెనార్ టాబ్లెట్ గరిష్ఠ ధర రూ.2.09కు, ఇబుప్రోఫెన్ 200ఎంజి ఒక టాబ్లెట్ ధర రూ.0.72 కాగా.. 400ఎంజి టాబ్లెట్ ధర రూ.1.22కు పెరిగింది. డయాబెటిస్‌కు వాడే డపాగ్లిఫ్లోజిన్ ఫ్లస్ మెట్‌ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ ఫ్లస్ గ్లిమెపిరైడ్ ఒక టాబ్లెట్ ధర రూ.12.74కు చేరింది.

## ఆటో పరిశ్రమకు గుడ్‌న్యూస్..

# కీలక నిర్ణయం దిశగా భారత్!



భారతదేశం- అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకోవచ్చు. అమెరికన్ ఆటో విడిభాగాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం వీటిపై 10 శాతం నుండి 15 శాతం వరకు కస్టమ్స్ సుంకం విధిస్తున్నారు. దీని సగటు రేటు 11 శాతం. అమెరికా ఆటో విడిభాగాల ధర ఎక్కువగా ఉండటం వల్ల వాటిపై సుంకాలను తొలగించినప్పటికీ, భారత మార్కెట్లో దేశీయ పరిశ్రమకు ఎటువంటి హాని జరగదని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇటీవల భారతదేశం - అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం గురించి చర్చ జరిగింది. దీనిలో ఆటోమొబైల్స్ కంటే ఆటో విడిభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక, ప్రభుత్వం అధికారులు తెలిపిన ప్రకారం.. భారతదేశం అమెరికా నుండి పెద్ద మొత్తం లో దిగుమతి చేసుకోని ఉత్పత్తులపై సుంకాలను తగ్గించే విషయాన్ని కూడా పరిశీలిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ అడుగు వేస్తున్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు 7 బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను అమెరికాకు ఎగుమతి చేస్తుంది. ఇది మొత్తం ఎగుమతుల్లో మూడో వంతు. అదే సమయంలో భారతదేశం అమెరికా నుండి $1.5 బిలియన్ల విలువైన ఆటో విడిభాగాలను దిగుమతి చేసుకుంటుంది. ఇటువంటి పరిస్థితిలో భారతదేశం దిగుమతి సుంకాన్ని తగ్గిస్తే, అది వాణిజ్య సంబంధాలను మరింత సమతుల్యం చేయగలదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం ఆటో విడిభాగాల దిగుమతి సుంకం ప్రణాళిక ప్రభావాన్ని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ అంశంపై గత వారం న్యూఢిల్లీలో రెండు దేశాల అధికారులు సమావేశమయ్యారు. అక్కడ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మరింత వ్యూహంపై అంగీకారం కుదిరింది. దీని కింద రాబోయే వారాల్లో ఒక రౌండ్ వర్చువల్ సమావేశాలు ప్రారంభమవుతాయి. మొదటి దశను 2025 చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## గాల్లో ఎగిరే ట్యాక్సీలు వచ్చేశాయ్..

# ప్రత్యేకతలు తెలిస్తే మైండ్ బ్లాంక్

గాల్లో తేలిపోయే టెక్నాలజీ వచ్చేసింది. హాయిగా.. హుషారుగా గాల్లో చక్కర్లు కొట్టే వండర్ ఫుల్ ఫీల్‌ను సొంతం చేసుకోవాలనుకుంటే చలో చైనా అనాల్సిందే. ఇలా గాల్లో ఎగిరే ట్యాక్సీలకు చైనా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఎస్..చైనాలో పైలట్ అవసరంలేని ఫ్లయింగ్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తున్నారు . అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అందుకు అనుమతిని కూడా ఇచ్చేసింది . ఆకాశ వీధిలో ఎంచక్కా చక్కర్లు కొడుతోన్ ఎగిరే ట్యాక్సీల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది.మామా ..ఇట్టాంటి ట్యాక్సీలు మన దగ్గర ఎప్పటికి వస్తాయంటూ కామెంట్ల మోత కూడా మోగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ , క్వాంటమ్ కంప్యూటింగ్, వంటి వాటితో పాటు తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్.. ఫ్లయింగ్ కార్లను ప్రమోట్ చేస్తోంది చైనా . ఈహ్యాంగ్ హెూల్డింగ్స్, హెఫీ హే రెండు ఎయిర్ లైన్ సంస్థలు ఫ్లయింగ్ ట్యాక్స్ పర్మిషన్ దక్కించుకున్నాయి. అర్బన్ ఏరియాల్లో , టూరిస్ట్ స్పాట్లలో ఫ్లయింగ్ ట్యాక్సీల సందడి అల్రెడీ మొదలైంది. స్థానికులే కాదు విదేశీయులు కూడా ఫ్లయింగ్ ట్యాక్సీలను చూసి ఫిదా అవుతున్నారు. గమ్మత్తుగా వుందని గాల్లో తేలిపోతున్నారు. గాల్లో ఎగిరే వాళ్లకు ఆనందం. ఫ్లయింగ్ ట్యాక్సీ ఆపరేటర్లకు ఆదాయమే ఆదాయం. ఆదిలోనే క్రేజ్ అదిరిపోతుంది. ఫ్లయింగ్‌ట్యాక్స్ ప్రాజెక్ట్‌తో దండిగా రాబడి పెంచుకునేలా ప్రమోషన్ పై ఫోకస్ పెట్టింది చైనా. గాల్లో ఎగిరే ఈ ఫ్లయిట్లను చూసి అబ్బురపడిన అరబ్బులు అల్రెడీ బారీగా ఆర్డర్లు ఇచ్చారనేది టాక్.











printed by SHIVA PRASAD , published by SHIVA PRASAD and owned by SHIVA PRASAD , printed at Shiva sai graphics offset printers, door no: 8-80, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS. published at D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, , editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TS-27-0016491